https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 223 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 17

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | సోమవారం, ఏప్రిల్ 20, 2026

తెలుగు రాష్ట్రాల్లో
## మండిపోతున్న ఎండలు



02



## డ్రగ్స్‌పై కఠిన యుద్ధానికి శ్రీకారం

విద్యార్థులతో ప్రమాణం.. క్యాంపస్‌లే అవగాహన కేంద్రాలు

విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి.. గవర్నర్ సూచనలు

లోక్ భవన్ భేటీలో కీలక చర్చలు

సూచనల అమలుకు సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టనుంది. ముఖ్యంగా విద్యా సంస్థలపై ఫోకస్ పెట్టి, విద్యార్థుల్లో అవగాహన పెంపు ద్వారా డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టాలని నిర్ణయించింది. లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రకాష్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగానికి సంబంధించిన పలు అంశాలపై జరిగిన చర్చలో, పాఠశాలలు మరియు కళాశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గవర్నర్ సూచించారు. విద్యార్థులతో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా జూన్ 12న ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ అవగాహన కార్యక్రమంపై కూడా సీఎంతో చర్చించారు. అడ్మిషన్ల సమయంలోనే విద్యార్థుల నుంచి మాదక ద్రవ్యాలకు మిగతా 2లో..



హైదరాబాద్ పోలీసుల
## ‘ఆపరేషన్ ఆక్టోపస్ 2.0’

దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్

అరెస్టయిన వారిలో 32 మంది బ్యాంకు అధికారులు

9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన 16 ప్రత్యేక బృందాలు

మ్యూల్ ఖాతాలు తెరవడంలో అధికారుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణ

ఫిబ్రవరిలో జరిగిన ఆపరేషన్ ఆక్టోపస్-1కు ఇది కొనసాగింపు..



**హైదరాబాద్, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. ‘ఆపరేషన్ ఆక్టోపస్ 2.0’ పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భాగంగా 9 రాష్ట్రాల్లో 32 మంది బ్యాంకు అధికారులతో సహా మొత్తం 52 మందిని అరెస్టు చేశారు. ఈ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. వారం రోజుల పాటు 16 ప్రత్యేక పోలీసు బృందాలు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అరెస్టయిన వారిలో సైబర్ నేరగాళ్లకు సహకరించిన 32 మంది బ్యాంకు అధికారులు, మోసపూరిత లావాదేవీల కోసం తమ ఖాతాలను వాడటానికి అనుమతించిన 15 మంది మ్యూల్ ఖాతాదారులు, నేరగాళ్లకు ఈ ఖాతాలను అందించే ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు. ఇండస్‌ఇండ్ బ్యాంకుకు చెందిన ఆరుగురు, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఐదుగురు చొప్పున, ఫెడరల్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు చెందిన నలుగురు చొప్పున అధికారులతో పాటు మరో ఐదు ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులు కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 14 చెక్ బుక్కులు, ఒక ల్యాప్‌టాప్, 21 షెల్ కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. పెట్టుబడుల మోసాలు, ట్రేడింగ్ ఫ్రాడ్స్, ‘డిజిటల్ అరెస్ట్’ వంటి సైబర్ నేరాలు పెరిగిపోవడంతో ఈ ఆపరేషన్ చేపట్టామని సజ్జనార్ తెలిపారు. ఫిబ్రవరి 2026లో మిగతా 2లో..



మహిళలను అడ్డుపెట్టుకొని
## రాజకీయ కుతంత్రాలు
మమతా బెనర్జీ

**కోల్‌కతా, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరమని మమతా బెనర్జీ మండిపడ్డారు. స్త్రీలను అడ్డుపెట్టుకొని నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని మిగతా 2లో..

తెలంగాణలో 9 మంది ఐపీఎస్‌లకు
## స్థానచలనం

అదనపు ఎస్పీ స్థాయిలో జరిగిన కీలక మార్పులు

శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

వివిధ జిల్లాలకు కొత్త అధికారులను నియమిస్తూ ఆదేశాలు




**హైదరాబాద్, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** తెలంగాణ పోలీస్ శాఖలో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అదనపు ఎస్పీ (ఏఎస్పీ) స్థాయిలో ఉన్న 9 మంది అధికారులను బదిలీ చేస్తూ నిన్న రాత్రి ఉత్తర్వులు జారీ మిగతా 2లో..



ఏప్రిల్ 17 భారత
## మహిళలకు బ్లాక్ డే..

కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** ఏప్రిల్ 17 భారత మహిళలకు ఒక బ్లాక్ డే అని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె ప్రసంగించారు. రాహుల్ మహిళలకు ధోకా ఇచ్చారని.. దక్షిణ భారత దేశ ప్రజలకు మోడీ మంచి చేయాలనుకున్నారన్నారు.. మోడీ మహిళల కోసం నారి వందన్ తెచ్చారన్నారు.. డీ లిమిటేషన్, మహిళా బిల్ తీసుకోచ్చారని గుర్తు చేశారు.. కానీ మహిళా బిల్ వీగిపోవడాన్ని దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ సంబరాలు చేసుకుంకుందని.. అసలు కాంగ్రెస్ మిగతా 2లో..

కోల్‌కతాలో ఈడీ
## మెరుపు దాడులు..

డీసీపీ అధికారి నివాసంలో సోదాలు

కోల్‌కతాలో ఈడీ మెరుపు దాడులతో కలకలం


డీసీపీ శాంతను సిన్హా నివాసంలో అధికారుల సోదాలు

సిండికేట్ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ చర్యలు

వ్యాపారవేత్త ఇంట్లో భారీగా నగదు స్వాధీనం

ఎన్నికల వేళ దాడులతో బెంగాల్ రాజకీయాల్లో ఉత్కంఠ

02





రేవంత్ రెడ్డి 70 సార్లు ఢిల్లీకి వెళ్లారు
## కానీ కల్లాలకు రారా?
మాజీ మంత్రి హరీష్ రావు



**నల్లగొండ, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా మారిందని, రైతులు కల్లాల వద్దే కన్నీరు మున్నీరవుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం జూనూతల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ పేరుకుపోయిన ధాన్యం బస్తాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్న ఇబ్బందులను విన్న హరీష్ రావు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, మిల్లుల వద్ద లారీలు అన్ లోడ్ మిగతా 2లో..

లొంగిపోండి లేదంటే
## వదిలిపెట్టం..

టీఎంసీ గుండాలకు మోడీ ఫైనల్ వార్నింగ్..



**బెంగాల్, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం బెంగాల్ ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో.. గుండాలు, సిండికేట్‌లకు ఇదే చివరి వార్నింగ్ అంటూ హెచ్చరించారు. బిష్ణుపూర్‌లో జరిగిన బీజేపీ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. “టీఎంసీ గుండాలు, సిండికేట్లు, అవినీతిపరులందరికి చివరి అవకాశం ఇస్తున్నాను. ఏప్రిల్ 29లోపు మీరు మీకు సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో లొంగిపోండి. మే 4 తర్వాత ఎవరినీ వదిలిపెట్టేది లేదు. బిష్ణుపూర్ మాఫియా, టీఎంసీ సిండికేట్ జాగ్రత్తగా వినండి. దీనిని ఇకపై సహించేది లేదు” అనిమిగతా 2లో..

## చెన్నై సూపర్ 6...

20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

చెన్నై జిల్లాకు ‘సూపర్ 6’ పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో

ఆరు కీలక రంగాల్లో 20 ప్రధాన ప్రకటనలు

1000 కొత్త మినీ బస్సులు, ఏఐ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ

మౌలిక వసతుల ప్రాజెక్టులకు కచ్చితమైన గడువులు

రూ.10,000 కోట్లతో గ్లోబల్ సెంటర్, 20,000 ఉద్యోగాల కల్పన



**చెన్నై, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని ‘చెన్నై సూపర్ 6’ పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు. పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో మిగతా 2లో..

# ఎంఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణం...

**ఎమ్ఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణంపై ప్రభుత్వ పరిశీలన**

**దక్షిణ మధ్య రైల్వేకు ప్రతిపాదనలు పంపిన తెలంగాణ సర్కార్**

**తుది నిర్ణయం కోసం రైల్వే బోర్డు ఆమోదం తప్పనిసరి**

**సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి**



**హైదరాబాద్, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** హైదరాబాద్‌లోని ఎమ్ఎంటీఎస్ రైళ్లలో ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని, దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ అంశంపై సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ప్రచారంలో ఉందని, ప్రజలు వాటిని నమ్మవద్దని అధికారికంగా ఒక ప్రకటనలో కోరింది.

తెలంగాణ ప్రభుత్వం తరఫున పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఏప్రిల్ 7న ఈ ప్రతిపాదనను దక్షిణ మధ్య రైల్వేకు పంపింది. దీనిపై స్పందించిన రైల్వే శాఖ, ఈ పథకం అమలుకు సంబంధించిన నిబంధనలు, షరతులతో కూడిన అవగాహన ఒప్పందం సమర్పించాలని కోరినట్టు ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీ, ఇతర అంశాల ఆధారంగా ఎమ్ఎంటీఎస్ సేవలు నడుస్తున్నాయని, ఈ ప్రతిపాదనను తదుపరి చర్యల కోసం రైల్వే బోర్డు ఆమోదానికి పంపాల్సి ఉంటుందని రైల్వే అధికారులు వివరించారు. ఎమ్ఎంటీఎస్ రైళ్ల సంఖ్య, సమయాలు, స్టేషన్లలో కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై పూర్తి నిర్ణయాధికారం దక్షిణ మధ్య రైల్వేకే ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. రైల్వే బోర్డు నిబంధనల ప్రకారమే ఈ సేవలు కొనసాగుతాయని పేర్కొంది.

ప్రస్తుతానికి ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉందని, రైల్వే బోర్డు ఆమోదం తర్వాతే దీనిపై ఒక తుది నిర్ణయం వెలువడుతుందని ప్రభుత్వం తెలియజేసింది. అందువల్ల, ఈ విషయమై అధికారిక ప్రకటన వెలువడే వరకు వేచి చూడాలని, సామాజిక మాధ్యమాల్లోని అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'

(మొదటి పేజీ తరువాయి)

'ఆపరేషన్ ఆక్టోపస్-1' ద్వారా రూ. 150 కోట్ల లావాదేవీలకు సంబంధించిన 117 మందిని అరెస్ట్ చేశామని, దానికి కొనసాగింపుగా బ్యాంకు అధికారులను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ ప్రారంభించామని వివరించారు. సరైన కేవైసీ ధృవీకరణ లేకుండానే మ్యూల్ ఖాతాలు తెరుస్తూ సైబర్ నేరగాళ్లకు ప్రైవేట్ బ్యాంకులు సహకరిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని కమిషనర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో 9 మంది ఐపీఎస్‌లకు స్థానచలనం

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.

కామారెడ్డి ఏఎస్పీగా ఉన్న బొక్కా చైతన్యరెడ్డిని సంగారెడ్డి అదనపు ఎస్పీగా, జనగామ ఏఎస్పీ పందిరి చేతన్ నితిన్‌ను జగిత్యాల ఏఎస్పీగా నియమించారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్‌ను మెదక్ ఏఎస్పీగా, వరంగల్ ఏఎస్పీ నగ్రాలే శుభమ్ ప్రకాశ్‌ను నిజామాబాద్ అదనపు డీసీపీగా బదిలీ చేశారు. భైంసా అదనపు ఎస్పీ రాజేశ్ మీనాను వనపర్తి ఏఎస్పీగా నియమించారు.

ఇక, ఆసిఫాబాద్ ఏఎస్పీ ఎస్. చిత్తరంజన్, ఆదిలాబాద్ ఏఎస్పీ పి. మౌనికలను అదే జిల్లాల్లో అదనపు ఎస్పీ (అడ్మిన్) పోస్టుల్లో నియమించారు. నిర్మల్ ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్ భైంసా ఏఎస్పీ (ఎస్‌డీపీఓ)గా, వేములవాడ ఏఎస్పీ రుత్విక్‌సాయి ఉట్నూర్ ఏఎస్పీ (ఎస్‌డీపీఓ)గా బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారులు వెంటనే కొత్త బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## డ్రగ్స్‌పై కఠిన యుద్ధానికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

దూరంగా ఉంటామని ప్రమాణ పత్రాలు తీసుకోవాలని సూచించారు. గవర్నర్ సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం..

**వారికి కూడా పెన్షన్లు..**

**హైదరాబాద్, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** తెలంగాణలోని కార్మిక వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. సిద్దిపేటలోని పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో ఆయన పాల్గొని పలు కీలక హామీలు ఇచ్చారు.

**కార్మికులకు భరోసా..**

భవన నిర్మాణ రంగ కార్మికుల చిరకాల వాంఛ అయిన పెన్షన్ల అంశంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వీరికి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రతి జిల్లాలో కార్మిక సంఘాల కోసం ప్రత్యేక సంఘ భవనాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే 'లేబర్ బోర్డు'ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, లేబర్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, ప్రమాద బీమా మరియు ఇతర సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.

తమ కుటుంబానికి కార్మికులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. తన తండ్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి సింగరేణి కార్మికుల కోసం చేసిన పోరాటాలను మంత్రి ప్రస్తావించారు. అదే బాటలో నడుస్తూ.. గిగ్ వర్కర్ల రక్షణ కోసం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తెచ్చామని, ప్రమాద బీమాను రూ. 10 లక్షలకు పెంచామని గుర్తుచేశారు. హమాలీల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక చట్టం తెచ్చే ఆలోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు కేవలం ఓట్ల కోసమే హామీలు ఇచ్చారని.. కానీ తమ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మార్పు తెస్తుందన్నారు. సిద్దిపేట కార్మిక భవన నిర్మాణానికి స్థల కేటాయింపుతో పాటు నిధులు కూడా మంజూరు చేస్తానని మాట ఇచ్చారు.

## రేవంత్ రెడ్డి 70 సార్లు ఢిల్లీకి వెళ్లారు కానీ కల్లాలకు రారా.?

(మొదటి పేజీ తరువాయి)

కాక రోజుల తరబడి రైతులు వేచి చూడాల్సి వస్తోందని హరీష్ రావు మండిపడ్డారు. తాలు, పచ్చ గింజ పేరుతో మిల్లర్లు వడ్లను తిరస్కరిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. "ధాన్యంలో 5 కిలోల తరుగు తీస్తున్న వారి తోలు తీయాలి" అని ఆయన హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు లేవని, వర్షం వస్తే ధాన్యం తడిసి ముద్దవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ధ్వజమెత్తారు. వరి ధాన్యమే కాకుండా మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లు కూడా అటకెక్కాయని, ప్రభుత్వం ఇప్పటివరకు వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ముఖ్యమంత్రి 70 సార్లు ఢిల్లీకి



వెళ్లారు కానీ, ఒక్కసారి కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి రైతుల కష్టాలను చూడలేదు" అని ఎద్దేవా చేశారు. అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు రైతుల గోడు పట్టడం లేదని, తక్షణమే వారు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. జీజీ 24433 వంటి దొడ్డు రకాలు , ఖరీఫ్ సన్న రకాలను ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని సూచించారు.

ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని హరీష్ రావు విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ రావడం లేదని, రైతు భరోసా ఇప్పటికీ అందరికీ అందలేదని, పంట బీమా ఊసే లేదని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయకపోతే, బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## చెన్నై సూపర్ 6...

(మొదటి పేజీ తరువాయి)

కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ



స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు.

భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు.

మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## ఏప్రిల్ 17 భారత మహిళలకు బ్లాక్ డే

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యం ఏంటి..? అని ప్రశ్నించారు. దేశాన్ని ముక్కలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని మండిపడ్డారు.. లోక్ సభలో అమిత్ షా గంట టైం ఇస్తే.. మీ సదేహాలు తీరుస్తా అన్నారని గుర్తు చేశారు.. కానీ మీరు ఎందుకు ఒప్పుకోలేదు.. మహిళా రిజర్వేషన్ వెనుక ప్రధాని పదేళ్ళ కృషి ఉందన్నారు.. బాలికలకు విదేశీ విద్య, స్కూల్స్, స్కాలర్ షిప్ ఇలా ఎన్నో మోడీ అందించారని చెప్పారు.. మన బాలికల శక్తి పెంచడానికి కృషి చేశారని.. మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. మోడీ ప్రవేశ పెట్టిన లోన్స్ తో 3 కోట్ల మహిళలు లక్షది పతులు అయ్యారన్నారు. మహిళలు ఇంటికే పరిమితం అవ్వకూడదని మోడీ అనుకున్నారు.. ఒకప్పుడు బాలికలను ఉన్నత చదువులకు పంపే వాళ్ళం కాదని నాటి పరిస్థితులను వివరించారు. హాస్టల్‌లో ఉంచే వాళ్ళం కాదు.. ఉద్యోగానికి పంపే వాళ్ళం కాదు.. కేవలం పెళ్లి చేసి అత్తవారింటికి పంపేవాళ్ళమన్నారు. కానీ ఇప్పుడు ఆలా కాదు.. ఉన్నత చదువులకు మహిళా విదేశాలకు వెళ్తుందని తెలిపారు..



"మహిళ విమానం నడుపుతుంది.. ఉద్యోగం చేస్తుంది. ఇదంతా మోడీ ప్రధాని అయ్యాకే జరిగింది.. దక్షిణ భారత దేశానికి అన్యాయం చేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు.. కానీ మహిళా బిల్ విషయంలో దక్షిణ భారత దేశానికి అన్యాయం చేసింది వాళ్లే.. ఇప్పుడు ఉన్న ఎంపీ సీట్లను 50 శాతం పెంచుతామని లోక్ సభ సాక్షిగా అమిత్ షా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సీపీఎం పార్టీ మహిళలు సైతం మహిళా బిల్ పాస్ అవుతుందా? అని అడిగారు. ఎందుకంటే వాళ్లకు కూడా వాళ్ల పార్టీలో అవకాశాలు దొరుకుతాయని అనుకున్నారు. కానీ.. లోక్ సభలో రాహుల్ గాంధీ ప్రవర్తన అందరు గమనించారు.. ప్రతిపక్ష నేతగా ఏం మాట్లాడాలో ఆయనకు తెలియదు. ఎవరైనా ఆయనకు చెప్పండి ఏం మాట్లాడాలో. ఇండియా కూటమి నల్ల బట్టలతో నిరసన చేశారు. ఏం చేయాలని మీ ఉద్దేశం..? ఇంకా ఎన్నాళ్ళు ఒక మహిళ ఎంపీ కాకుండా ఎమ్మెల్యే కాకుండా వేచి ఉండాలి. మహిళలను ఉన్నత స్థానంలో కూర్చోపెట్టాలని మోదీ అనుకున్నారు. తెలంగాణలో మహిళలకు 2500 ఇస్తామని ఎందుకు ఇవ్వలేదు. విద్యార్థినిలకు స్కూటీ ఇస్తామని అన్నారు. ఎందుకు ఇవ్వలేదు రేవంత్ రెడ్డి చెప్పాలి. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ఎన్నో హామిలిచ్చింది. కానీ నెరవేర్చడంలో విఫలం అయ్యింది. కర్ణాటకలో ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి 20 శాతం కూడా బస్సులను అందించడం లేదు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి ఏర్పడుతుంది. పెళ్లి చేసుకున్న వారికి తులం బంగారం ఇస్తానని తెలంగాణలో ప్రకటించారు. తెలంగాణాను రేవంత్ రెడ్డి చీట్ చేశారు." అని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె వ్యాఖ్యానించారు.

## తెలుగు రాష్ట్రాల్లో మండిపోతున్న ఎండలు

**హైదరాబాద్, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** వేసవి కాలం తన ప్రతాపాన్ని చూపిస్తోంది. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మునుపెన్నడూ లేని విధంగా మండిపోతున్నాయి. ఏప్రిల్ నెలలోనే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును చేరువవుతుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం 9 గంటలకే భానుడు తన ప్రతాపాన్ని మొదలుపెడుతుండగా, మధ్యాహ్న సమయానికి రోడ్లన్నీ జనసంచారం లేక కర్ఫ్యూను తలపిస్తున్నాయి. అటు వడగాల్పుల తీవ్రత కూడా తోడవడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతం ప్రస్తుతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. నంద్యాల జిల్లా సంజామలలో అత్యధికంగా 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సుమారు 100 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. అటు తెలంగాణలోనూ పరిస్థితి ఏమాత్రం భిన్నంగా లేదు. నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ వంటి జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఎండల తీవ్రత దృష్ట్యా వాతావరణ శాఖ తెలంగాణలోని పలు జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేసింది.

ఎండల తీవ్రత , వడదెబ్బ బారి నుండి రక్షణ పొందేందుకు నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకపోవడం ఉత్తమం. శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలను తరచూ తీసుకోవాలి. వడదెబ్బ తగలకుండా ఉండేందుకు లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీని తప్పనిసరిగా వాడాలి.

ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఒక చిన్న ఊరటనిచ్చే వార్తను కూడా అందించింది. రాబోయే మూడు రోజుల్లో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గి, వేడి నుండి కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది. అప్పటివరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## మహిళలను అడ్డుపెట్టుకొని రాజకీయ కుతంత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. అందువల్లే వారి కుతంత్రాలను ప్రతిపక్షాలు కలిసికట్టగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో ప్రధాని మోదీ పతనం పార్లమెంట్‌లోనే మొదలయ్యిందని..అది బెంగాల్‌లోనూ కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టుపెట్టారు.

మహిళా రిజర్వేషన్ ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టేందుకు భాజపా చేసిన విఫల యత్నం.. కేంద్రం అసలు రూపాన్ని బయటపెట్టిందని మమత పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం కోసం పోరాడుతుందని.. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ రెండింటిలోనూ తమ పార్టీలోనే అత్యధిక నిష్పత్తిలో ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులు ఉన్నారన్నారు. అటువంటి తమ పార్టీ మహిళా రిజర్వేషన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తుందని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం వల్లే తాము వ్యతిరేకించామని పేర్కొన్నారు.

మహిళల ఎదుగుదలకు టీఎంసీ వ్యతిరేకం: ప్రధాని మోదీ

బెంగాల్ మహిళలు రాజకీయాల్లో ఎదగాలని అధికార తృణమూల్ కాంగ్రెస్ కోరుకోవట్లేదని ప్రధాని మోదీ ఆరోపించారు. దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కూడా బెంగాల్ ప్రభుత్వం ఇటీవల తన చర్యలతో అవమానించిందని పేర్కొన్నారు. ఆమె బెంగాల్ పర్యటనకు వచ్చినప్పుడు టీఎంసీ నేతలు ఎలా ప్రవర్తించారో దేశమంతా చూసిందన్నారు. ఈ చర్యలను ఖండిస్తూ.. రానున్న ఎన్నికల్లో టీఎంసీని ఓడించి, ఈ పార్టీ నేతలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. బెంగాల్‌లోని బంకురాలో జరిగిన ఒక ర్యాలీలో మోదీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావడానికి తాను ప్రయత్నించానని.. కానీ ఆ చట్టాన్ని అడ్డుకోవడానికి టీఎంసీ నేతలు కాంగ్రెస్‌తో కలిసి కుట్ర పన్నినట్లు తెలిపారు. మహిళా సాధికారత, మహిళల భద్రత కోసం భాజపా కృషి చేస్తుందని మోదీ చెప్పారు. అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తాము బలంగా నమ్ముతున్నామన్నారు.

## లొంగిపోండి లేదంటే వదిలిపెట్టం..

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళా ఓటర్లే లక్ష్యంగా ప్రధాని హామీలు ఇచ్చారు. బెంగాల్‌తో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత రేషన్, మాతృశక్తి భరోసా కార్డ్ ద్వారా ఏడాదికి రూ. 36,000 అందిస్తామని ఆయన చెప్పారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్‌ను ఎవరూ దొంగిలించలేరని అన్నారు. పొరుగున ఉన్న అస్సాం, త్రిపుర, ఒడిశా, బీహార్‌లో మహిళలకు అందుతున్న పథకాలు, బెంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం వల్ల లభించడం లేదని చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద మహిళలకు శాశ్వత ఇళ్ల కోసం రూ. 1.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు.

మమతా బెనర్జీ సర్కార్‌కు బెంగాల్ మహిళలు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ మహిళల్ని తన వైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తోంది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీలలో రెండు దశల్లో జరగనున్నాయి, ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టనున్నారు. మమతా బెనర్జీ వరుసగా నాలుగోసారి అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నిస్తుండగా, బీజేపీ ఈసారి ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది.

## కోల్‌కతాలో ఈడీ మెరుపు దాడులు..

**డీసీపీ అధికారి నివాసంలో సోదాలు**

**కోల్‌కతాలో ఈడీ మెరుపు దాడులతో కలకలం**

**డీసీపీ శాంతను సిన్హా నివాసంలో అధికారుల సోదాలు**

**సిండికేట్ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ చర్యలు**

**వ్యాపారవేత్త ఇంట్లో భారీగా నగదు స్వాధీనం**

**ఎన్నికల వేళ దాడులతో బెంగాల్ రాజకీయాల్లో ఉత్కంఠ**




**కోల్‌కతా, ఏప్రిల్19 (ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు కలకలం సృష్టించాయి. కోల్‌కతాలో ఆదివారం తెల్లవారుజామున ఈడీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. కోల్‌కతా పోలీస్ డిప్యూటీ కమిషనర్ (డీసీపీ) శాంతను సిన్హా బిస్వాస్ నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. గతంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నియోజకవర్గంలోని కీలకమైన కాళీఘాట్ పోలీస్ స్టేషన్‌లో బిస్వాస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయడం గమనార్హం.

దక్షిణ కోల్‌కతాలోని బల్లిగంజ్ ప్రాంతంలో సంచలనం సృష్టించిన 'సోనా పప్పు' సిండికేట్ కేసు దర్యాప్తులో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ వసూళ్లకు పాల్పడిన ఈ కేసులో ప్రధాన నిందితుడు బిశ్వజిత్ పోద్దార్ అలియాస్ సోనా పప్పు ఇంకా పరారీలోనే ఉన్నాడు. మరోవైపు, బెహాలా ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త జాయ్ కమ్దార్ నివాసంలోనూ ఈడీ సోదాలు నిర్వహించింది. అధికారులు వెళ్లినప్పుడు ఆయన గంటల తరబడి తలుపులు తీయకపోవడంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. అనంతరం ఇంట్లో జరిపిన సోదాల్లో భారీగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

బెంగాల్‌లో టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం, అక్రమ కట్టడాలపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో ఈ దాడులు జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల వేళ ఈ పరిణామాలు అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ దర్యాప్తులో మరింత మంది పోలీసు అధికారులు, రాజకీయ నేతల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## తొర్రూరులో వైభవంగా
# శ్రీ రుద్రయాగం - చండీయాగం
### ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి




**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 19, (ప్రజా ప్రతిభ):**

తొర్రూరు పట్టణ కేంద్రంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన చతుస్పష్టి కుండాత్మిక శ్రీ రుద్రయాగం సహిత చండీయాగం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది. 108 మంది దంపతుల భాగస్వామ్యంతో జరిగిన ఈ మహాయాగం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.కార్యక్రమ విశేషాలుముఖ్య అతిథి ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి హాజరై, యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాగంలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదించి, అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆమె ఆకాంక్షించారు."ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతిని, ఐక్యతను పెంపొందిస్తాయి. లోక క్షేమం కోసం నిర్వహించే యాగాలు పవిత్రమైనవి," అని ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు.ప్రశంసలు ఈ భారీ ఆధ్యాత్మిక క్రతువును విజయవంతంగా నిర్వహించిన బ్రహ్మశ్రీ కాసోజు సాయినాథాచార్యులను ఝాన్సీ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి మహత్తర కార్యాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. హోమగుండాల నుండి వెలువడిన వేద మంత్రోచ్చారణలతో తొర్రూరు పట్టణం ఆధ్యాత్మిక మైకంలో మునిగిపోయింది.

జై హింద్!

# ఈత సరదా ప్రాణం తీసింది..
### చలివాగు ప్రాజెక్టు కాలువలో వ్యక్తి గల్లంతు
### హెచ్చరికలు లెక్కచేయని యువకులు

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ న్యూస్:**



భూపాలపల్లి నియోజకవర్గ పరిధి శాయంపేట మండలం జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు వద్ద ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. కాలువలో ఈతకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గీసుకొండ మండలం మనుగొండకు చెందిన మధ్యబోయిన వెంకన్న (35) పత్తిపాక గ్రామంలో జరిగిన మధ్యబోయిన మొగిలి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యాడు. అనంతరం బంధువులతో కలిసి చలివాగు ప్రాజెక్టు వద్దకు వెళ్లి కాలువలో ఈతకు దిగగా అదుపుతప్పి గల్లంతైనట్లు తెలిసింది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా, ప్రాజెక్టు పరిసరాల్లో ఈతకు వెళ్లవద్దని పోలీసులు పలుమార్లు హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాదివాస్ తాత్కాలికంగా రద్దు జిల్లా ఎస్పీ




**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ న్యూస్:**

నేడు నిర్వహించాల్సిన ప్రజాదివాస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలిపారు. ప్రజాదివాస్ రద్దు విషయాన్ని గమనించి, ప్రజలు ఫిర్యాదులు చేయడానికి పోలీస్ కార్యాలయానికి రావొద్దని ప్రజలకు ఎస్పీ సూచించారు.

## పేకాట స్థావరంపై
# మెరుపు దాడి - 7గురు అరెస్ట్

**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ న్యూస్:**



జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గణపురం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బస్వరాజ్ పల్లి గ్రామ శివార్లో అక్రమ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన చర్యలలో భాగంగా, ఆదివారం సిసిఎస్ పోలీసులు పేకాట నిర్వహిస్తున్న ప్రదేశంపై మెరుపు దాడి నిర్వహించి 07 గురుని అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుండి రూ"10,170 నగదు, 06 మొబైల్ ఫోన్లు, 04 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన నిందితులను మరియు స్వాధీనం చేసిన వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.అశోక్ కి అప్పగించారు.జిల్లాలో పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచి, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దురాక్రమణ యుద్ధాలకు
# వ్యతిరేకంగా మేడేను జయప్రదం చేయండి
### నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి
### టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 19, (ప్రజా ప్రతిభ):**




ప్రపంచ కార్మిక వర్గం తమ హక్కుల కోసం రక్తం చిందించి సాధించుకున్న మే డేను, దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా మే 1న ఘనంగా నిర్వహించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు.ఆదివారం తొర్రూరులోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో టీయూసీఐ ఏరియా కమిటీ సమావేశం జరిగింది. ఏరియా కార్యదర్శి ఎండి షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కొత్తపల్లి రవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.సమావేశంలోని ముఖ్యాంశాలుకార్మిక హక్కుల హరణ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మిక వర్గం తమ హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పని గంటల పెంపు 140 ఏళ్ల క్రితం చికాగో పోరాటంతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్చి, బహుళజాతి కంపెనీల లాభాల కోసం 12 గంటలకు పెంచడం అన్యాయమని విమర్శించారు.మహిళా కార్మికుల రక్షణ ప్రమాదకరమైన పరిశ్రమల్లో మహిళలు అర్ధరాత్రి కూడా పని చేయాలనే నిబంధనలు అనాగరికమైనవని ఆయన మండిపడ్డారు.యుద్ధ భారాలు - కేంద్ర వైఖరి అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ యుద్ధాల వల్ల ప్రపంచవ్యాప్తంగా సామాన్యులపై భారాలు పడుతున్నాయని, ఈ విషయంలో మోడీ ప్రభుత్వం వహిస్తున్న వ్యూహాత్మక మౌనం దేశ ప్రజలకు శాపంగా మారిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనాల గెజిట్ ముద్రించి అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని, దీనివల్ల రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులు ఆర్థికంగా భారీగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం మే డే సందర్భంగా తమ హక్కుల రక్షణ కోసం, లేబర్ కోడ్స్ రద్దు కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ ఏరియా నాయకులు వద్లకొండ లక్ష్మయ్య, బైరి శ్రీనివాస్, వెంకటరమణ, ధర్మయ్య, అరవపల్లి వెంకన్న, పాడియా బీకు, గణేష్, జగన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేకోతపల్లిలో కాంగ్రెస్ 'భారీ'
# ఆపరేషన్ 200 మంది బిఆర్ఎస్ నేతల చేరిక

**తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 19, (ప్రజా ప్రతిభ):**





పెద్దవంగర మండల రాజకీయాల్లో కీలక మార్పు చోటుచేసుకుంది. వడ్డేకోతపల్లి గ్రామానికి చెందిన సుమారు 200 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ముఖ్య నేతలు వీరే..బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇస్తూ కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖులలో వీరు ఉన్నారు నేమురుగొమ్ముల వేణుగోపాల్ రావు - కావ్య దంపతులు (బిఆర్ఎస్ సీనియర్ నాయకులు)బొల్లు ఊసయ్య (వార్డు సభ్యులు)కేసబోయిన సుభాష్ చంద్ర రాజుదంతపల్లి సతీష్‌సోమరపు పరుశు రాములుదండుగుల సంధ్య శ్రీకాంత్ముఖ్య అతిథిగా ఝాన్సి రాజేందర్ రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు."కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుంది. పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం దక్కుతుంది. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే మన లక్ష్యం."ఝాన్సి రెడ్డిరాజకీయ విశ్లేషణబలపడిన కాంగ్రెస్ ఒకేసారి 200 మంది చేరడం పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలాన్ని ఇచ్చింది.బిఆర్ఎస్‌కు నష్టం: కీలక నాయకులు, వార్డు సభ్యులు పార్టీని వీడటం ఆ పార్టీకి స్థానికంగా పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.మార్పు దిశగా అడుగులు: ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీ మారుతున్నామని చేరిన నాయకులు స్పష్టం చేశారు.ఈ భారీ చేరికలు రాబోయే స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లపై సమీక్ష






**జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ న్యూస్:**

నేడు ముఖ్యమంత్రి భూపాలపల్లి జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్, ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సభ ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు వేదిక ఏర్పాట్లను వారు సమగ్రంగా పరిశీలించారు. సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. హెలిప్యాడ్‌ను కూడా పరిశీలించారు.అదనంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల సౌకర్యాలపై అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

# ఉచిత సమ్మర్ ఆర్చరీ కోచింగ్ క్యాంప్

**మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**



మహబూబాబాద్ (మానుకోట) పట్టణం పరిసర ప్రాంతాల విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీయడం, వారికి శారీరక దారుఢ్యం మరియు క్రమశిక్షణను పెంపొందించడం లక్ష్యంగా, ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తున్నాము.విల్లు బాణాలను ఉపయోగించి లక్ష్యాన్ని ఛేదించే ప్రాచీనమైన ప్రతిష్ఠాత్మక క్రీడ అయిన ఆర్చరీ (విలువిద్య) లో శిక్షణ పొందేందుకు, తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్,ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ మరియు వరంగల్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్, శ్రీ సాదుల ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ ఆర్చరీ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల , మహబూబాబాద్ (మానుకోట)26 ఏప్రిల్, ఆదివారం- ?సమయం: ఉదయం 6-8,సాయంత్రం 4.30-6.30, నెల రోజుల పాటు అర్హత 10 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలురు, బాలికలు తరగతులు 4వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు ఫీజు పూర్తిగా ఉచితంఈ కోచింగ్ క్యాంప్ ద్వారా విద్యార్థులకు ఆర్చరీలో ప్రాథమిక నైపుణ్యాలతో పాటు, శారీరక దారుఢ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ పోటీ స్థాయి అవగాహనను పెంపొందించబడుతుంది.భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో రాణించేందుకు ఇది ఒక బలమైన పునాది అవుతుంది.తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి మీ పిల్లలలో ఉన్న క్రీడా ఆసక్తిని గుర్తించి, వారిని ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించండి.ఆర్చరీ క్రీడలో భవిష్యత్తు ఉన్నత అవకాశాలను అందించగలదని గుర్తుంచుకోండి. ఈ వేసవి సెలవులను మీ చిన్నారి పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వినియోగించండి.మరిన్ని వివరాలకు సంప్రదించండి,9394643139, 9494543139సాదుల సారంగపాణి అధ్యక్షులు,ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ పుట్టా శంకరయ్య డెవలప్మెంట్ మెంబర్,ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి,ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి.

## శ్రీరాముడ్ని తిడితే దేవాదాయశాఖ

# స్పందించక పోవడం సిగ్గుచేటు

### శంతన్ రామరాజు

### జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

శ్రీరాముడ్ని తిడితే దేవాదాయశాఖ స్పందించకపోవడం సిగ్గుచేటని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు.హిందూ దేవాలయాలపై పెత్తనం చెలాయిస్తూ, వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ పథకాలకు మల్లిస్తున్న విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. రాజకీయ నిరుద్యోగులకు గుడి చైర్మన్ పదవులు, పండుగలు పబ్బాలకు గుడి డబ్బులతో పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టుకొని ప్రచారం, ఊరేగింపులతో పాటు హంగుఆర్భాటం చేస్తున్న వారు హిందూ ధర్మంపై జరుగుతున్న దాడిని ఖండించాలన్నాడు.సినిమా వేషాలు వేసుకునే ప్రకాష్ రాజ్ లాంటి వ్యక్తి ఒక పథకం ప్రకారం పదేపదే రామాయణం పై తప్పుడు మాటలు మాట్లాడడం సమాజంలోని ఐక్యతను దెబ్బతీయడమేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయశాఖ ఎందుకు మిన్నకుంటుందో అర్థం కావడం లేదన్నారు. గుడి కావాలి, గుళ్ళో డబ్బులు కావాలి, గుడి భూములు అమ్ముకోవాలి, గుడిపై పెత్తనం కావాలి. కానీ గుడికి కష్టం నష్టం వస్తే మాత్రం స్పందన శూన్యమని తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కారు. సమాజంలో అశాంతులు సృష్టిస్తూ ఎవడుపడితే వాడు భావవ్యక్తీకరణ స్వేచ్ఛ అంటూ హద్దులులేని ఆటవిక మాటలు మాట్లాడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆహార క్యాంటీన్లకు అన్నం పెట్టేది ఇస్కాన్ అని అన్నాడు.భద్రాచలం లాంటి రాముని గుడితో పాటు రాష్టంలోని అన్ని దేవాలయాల్లో దర్శనం చేసుకోవలంటే వందలు, వేల టికెట్లు పెట్టిమరీ భక్తులతో వ్యాపారం చేస్తూ రెండు చేతులా సమదిస్తుంది నిజం కాదా అని అన్నాడు. ఈవిధంగా సనాతన హిందూ ధర్మాన్ని, గుడులను వాడుకుంటున్న ప్రభుత్వం హిందూ ద్వేషులపై చర్యలు ఎందుకు తీసికోవడం లేదని ప్రశ్నించారు.కేవలం ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకొని జుగుప్సాకర వ్యాఖ్యలతో సమాజంలో విభజనరేఖను గీసే వారిపట్ల ఉదాసీనత సరైంది కాదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం హిందూ ధర్మంపై, బ్రాహ్మణ వ్యవస్థపై జరుగుతున్న దాడిని ఖండించి సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిద్రానస్థితిలో ఉన్న హిందూ సమాజం మొద్దునిద్ర వీడాలని హితవుపలికారు.హిందూ మతం భారతదేశానికి ఆత్మ అని అన్నారు.సత్యయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం నుండి నేటి కలియుగం వరకు హిందూమతం విశ్వశాంతికి దోహదపడుతూనే ఉందన్నాడు. అలాంటి గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ సంపద ప్రతి భారతీయునికి గర్వకారణమన్నాడు.తమపై జరుగుతున్న దాడిని శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. సనాతన భారతీయ సమాజం చైతన్యంతో, ఐకమత్యంతో ముందుకెళ్లాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

### ఎమ్మెల్యే డా మురళీ నాయక్





మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో ఐశ్వర్య ధాన్యం కొనుగోలు కేంద్రం అయోధ్య గ్రామంలోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఈ కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వరికి క్వింటాల్కు ?2389, అలాగే సాధారణ రకం (సి గ్రేడ్) వరికి ?2369 చొప్పున చెల్లింపు జరగనున్నదని వివరించారు. రైతులు ఎలాంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే సూచించారు. పంట సేకరణలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకూ సమయానికి చెల్లింపులు జరిగేలా వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ సీజన్లో రైతులు పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మదన్ లోయ, సర్పంచ్ హేమంత్, మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉపేందర్ రెడ్డి నారాయణ సింగ్ అయోధ్య గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లోని కొనుగోలు కేంద్రం అయోధ్య సర్పంచ్ వనితా వీరేందర్ ఉపసర్పంచ్ సుజాత ఉప్పలయ్య సురేష్ హెచ్ ఉప్పలయ్య రవీందర్ శ్రీనివాస్ చుక్కల రాజు వెంకన్న శంకర్ రమేష్ ఓం జి చిరంజీవి జిల్లా నాయకులు,మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు,సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు తిరుపతి రెడ్డి, రెవిన్యూ అధికారులు మహబూబాబాద్ తహసిల్దార్ చందా రాజేశ్వర్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముడుపుగల్లు గ్రామంలో గ్రామ సభ

### ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజులో భాగంగా పలు శాఖల అధికారులతో ప్రజలతో సమీక్ష నిర్వహణ.

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్.





మహబూబాబాద్ ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ)

ముడుపుగల్ అయోధ్య గ్రామాలను కలిపి ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పలు శాఖల అధికారులు, ప్రజలతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న మహబూ బాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ,మహబూబాబాద్ మండలం, ముడుపుగల్ ప్రభుత్వం పాఠశాల నందు ముడుపుగల్, అయోధ్య గ్రామ సర్పంచ్ హేమంత్ అధ్యక్షతన గ్రామసభను అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఈసమావేశానికి ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ హాజరై గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామ ప్రజలను ఒక్కొరిని అడిగి వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్టాడాలరు ముఖ్యంగా ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తూ చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు.గ్రామంలో అవసరమైనంత మేరకు విద్యుత్ స్తంభాలు (పోల్స్) ఏర్పాటు చేసి కరెంట్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన అబ్దిదారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా అదికారులు సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు.గ్రామంలో రహదారులు దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలియజేయడంతో ముడుపుగల్ నుంచి శనిగాపురం వరకు ఉన్న రహదారి దుస్థితిపై ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని,ముడుపుగల్లు గ్రామంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టరు లేరని వారిని నియమించాలని , ప్రభుత్వ భూముల్లో సేద్యం చేసుకునే రైతులకు 405 426 సర్వే నెంబర్లు ఉన్న భూమిని జాయింట్ సర్వే నిర్వహించమని అది ముమ్మాటికీ ప్రభుత్వ భూమి అందులో సేద్యం చేసుకున్నటువంటి రైతులందరికీ అక్కుపత్రాలు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేశారు గ్రామంలో సుమారు 1200 ఎకరాల పైగా సొసైటీ భూమిలో ఉన్నాయని కొట్టాలి లేని రైతులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణము వాటిని పట్టాలు ఇవ్వాలని , పట్టాలు ఇచ్చినచో రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని రైతు పండించిన పంటకు ప్రభుత్వము నిర్ణయించిన ధరకు రైతు అమ్ముకుంటాడని అలాగే రైతు బీమా సబ్సిడీ కింద యూరియా అనేక సంక్షేమ పథకాలకు అర్హుడైతాడని కోరినారు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని టీచర్ల కొరత ఉండడంవల్ల విద్యార్థులు దూరము వెళ్లి చదువుకోవలసి వస్తుందని అంగన్వాడి సెంటర్ సంత భవనం నిర్మించాలని గత ప్రభుత్వంలో పెన్షన్లు కొత్తయి ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ పెంచినలపై ఎలాంటి ప్రభుత్వ ఆదేశాలు రాలేదు కావున అర్హులందరికీ పింఛన్లు త్వర త్వరగా ఇవ్వాలని ప్రజలు కోరినారు దీనిపై స్పందించి ఎమ్మెల్యే త్వరలో భూ సమస్యలకు స్కూల్ ల్ టీచర్లను నియమించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో ముడుపుగల్లు ఉపసర్పంచ్ ఉపేందర్ రెడ్డి అయోధ్య సర్పంచ్ వనితా వీరేందర్ ఉపసర్పంచ్ సుజాత ఉప్పలయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ మిట్ట కంటి రాంరెడ్డి మహబూబాబాద్ తహసిల్దార్ చందా రాజేశ్వర్ ఎంపీడీవో శ్రీనివాస్ ఏవో తిరుపతిరెడ్డి మాజీ సర్పంచులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 19.

రైతులకు మద్దతు ధరలు కల్పించే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మూల మధుకర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ రాంబాబుతో కలిసి (హకా) ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతులకు పంట చేతికి రాకముందే సమీప ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ఆధునిక యంత్రాలను రైతులకు సబ్సిడీపై అందిస్తూ వ్యవసాయాన్ని సులభతరం చేస్తున్నామని తెలిపారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్ర రావు,వ్యవసాయ అధికారి రాజు,ఏఈఓ నాగరాజు,వార్డు సభ్యులు,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.



# సుంకరి హిమబిందుకు ఆత్మీయ అభినందన





మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ).

మహబూబాబాద్ మండలం నడివాడ గ్రామానికి చెందిన సుంకరి హిమబిందు మహబూబాబాద్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో బైపీసీ చదివి 985/1000 రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫలితం సాధించినందున ఆ విద్యార్థిని స్వగ్రామం నడివాడలోని ఆమె ఇంటివద్ద ““గుడ్ ఫ్రెండ్స్ “ సభ్యులు ఆర్థిక వితరణ చేసి అభినందించారు.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికా రెడ్డి హాజరు అయినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధన కోసం సం కల్పబలం తో ముందుకు వెళ్లాలని అన్నారు. హిమబిందు మట్టిలో మాణిక్యమని గ్రామీణ ఆణిముత్యమని కొనియాడారు. నేడు ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు భవిష్యత్ సమాజ నిర్మాణానికి పునుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం,అధ్యాపకులు చొప్పరి శ్రీనివాస్,గుడ్ ఫ్రెండ్స్ సభ్యులు గాంతి దేవేందర్ రెడ్డి, మేడ వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాసులు, బానోత్ కిషన్, గుగులోత్ దేవుసింగ్, తోడేటి వెంకన్న, వాసం నాగేశ్వర్ రావు, బి కిషన్, శంకర్, బూర్ల ప్రభాకర్, నడివాడ గ్రామ సర్పంచ్, మరియు మా అసోసియేషన్ బాధ్యులు మందుల రఘు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.



మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా (నేడు) అనగా ఏప్రిల్ 20, నుండి వారం రోజులు సంక్షేమ వారోత్సవాలు (సోమవారం మొదటి రోజు ప్రారంభం) సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,జిల్లా యంత్రాంగం సంక్షేమ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ప్రజావాణి దరఖాస్తుల తో ఈ సోమవారం కార్యాలయము నకు రావద్దని ఆమె కోరారు.

# 108 అంబులెన్స్‌లో మహిళ సుఖ ప్రసవం..

బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 19.

బయ్యారం మండల 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తిని ప్రదర్శించారు.పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ లోనే ప్రసవం చేసి,తల్లి బిడ్డ ప్రాణాలను కాపాడారు. మండలంలోని సుద్దరేవు గ్రామానికి చెందిన పూనం యమున(27) శనివారం పురిటి నొప్పులు రావడంతో, ఆమె భర్త వెంకన్న వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు.కాల్ అందిన వెంటనే పైలట్ ఉపేందర్,ఈఎంటి శ్రీను హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు.ఆసుపత్రికి తరలించే క్రమంలో యమునకు నొప్పులు తీవ్రమవడంతో సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్ ను మార్గమధ్యంలో రోడ్డు పక్కన నిలిపి ఇర్ సిపి డాక్టర్ వినయ్ సూచనలతో డెలివరీ కిట్ సహాయంతో డెలివరీ చేశారు.యమున మగ శిశువుకు జన్మనిచ్చింది.అనంతరం డాక్టర్ వినయ్ ఫోన్ ద్వారా అందించిన సలహాల మేరకు ఈఎంటి శ్రీను తల్లికి గ్లూకోజ్ శిశువు కు అవసరమైన ఆక్సిజన్ సదుపాయం కల్పిస్తూ తల్లి బిడ్డలను సురక్షితంగా మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సకాలంలో స్పందించి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది ఈఎంటి శ్రీను,పైలట్ ఉపేందర్ ను ఆసుపత్రి వైద్య సిబ్బంది,బాధితురాలి బంధువులు,గ్రామస్తులు అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీకీ మహిళలపై గౌరవం లేదు

## -బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.



బయ్యారం,ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 19.

మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి ఇండియా కూటమి మహిళలకు ద్రోహం చేసిందని భాజపా బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించినందుకు మహిళలంతా ఒక్కటై కాంగ్రెస్ కూటమిని మట్టి కరిపించే రోజులు వచ్చే ఎన్నికల్లో చూస్తారని అన్నారు.సాధారణ కుటుంబాల్లో జన్మించిన ఆడబిడ్డలు అత్యున్నత చట్టసభలకు అధిక సంఖ్యలో రావాలని కేంద్రం ప్రభుత్వం కోరుకున్నట్లు తెలిపారు.కానీ దురదృష్టవశాత్తూ ఈ గొప్ప ప్రయత్నం సాకారం కాకుండా కాంగ్రెస్ కూటమి అడ్డుగా నిలిచిందన్నారు.ప్రతిపక్షాలే అందుకు కారణమని మండిపడ్డారు.బిల్లు ఆమోదం పొంది ఉంటే సామాన్య కుటుంబాలకు చెందిన ఎంతోమంది మహిళలు ఎంపీలుగా, ఎమ్మెల్యేలు అయ్యేవారని తుమ్మల శ్రీనివాస్ రావు అన్నారు.


# విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం




మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

పిల్లలు లేని దంపతులు ఉచిత సంతాన సాఫల్య క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవడం సంతోషం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు .మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని శ్రీ చైతన్య స్కూల్ లో ఈర్య ఫెర్టిలైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత సంతాన సౌఫల్య క్యాంప్ ను హుస్సేన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహానగరాల లోనే అవకాశం ఉన్న ఉచిత సంతాన సాఫల్య క్యాంపు ను మహబూబాబాద్ లో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ ఫెర్టిలిటీ క్యాంపు లో ఉచితంగా పేదలకు ఉచిత కౌన్సెలింగ్ , ఉచిత స్కానింగ్ సౌకర్యం తో పాటు ఐవీఎఫ్ , ఐయుఐ వంటి ఆధునిక చికిత్సలను అందించడం శుభ పరిణామన్నారు.ఈ ఫెర్టిలిటీ క్యాంపు లో పలువురు దంపతులు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# శోక్ల తండ ఆర్ అండ్ బీ రోడ్డుకు మోక్షం ఎప్పుడో....!



బయ్యారం, ప్రజా ప్రతిభ,ఏప్రిల్ 19.

బయ్యారం మండలంలో శోక్ల తండ నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం వరకు బీటీ రోడ్డు నిర్మాణం మొదలుపెట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ పూర్తి కావడంతో బాటసారిలు,వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికార పార్టీ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.రోడ్డు మరమ్మత్తులు చేయని యెడల రోడ్డుకు అడ్డంగా జేసిబితో కందకు తవ్వి నిరసన వ్యక్తం చేస్తామని వెంకట్రాంపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్ ను వివరణ కోరగా సదరు కాంట్రాక్టర్ స్పందించడం లేదన్నారు.ప్రజలు మాత్రం ఇబ్బందులకు గురవుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు.

# మీడియా అక్రెడిటేషన్ల గడువు ఈనెల 20తో ముగింపు: డీపీఆర్ఓ జగన్

## తొలి జాబితా కోసం రేపటిలోగా దరఖాస్తులు, ఒరిజినల్ మేనేజ్‌మెంట్ లేఖలు సమర్పించాలి

## గడువు తర్వాత వచ్చే దరఖాస్తులు రెండో విడతలో పరిశీలన..

## జిరాక్స్ పత్రాలు చెల్లవు

మంథని ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):

జిల్లాలోని మీడియా ప్రతినిధుల అక్రెడిటేషన్ల మంజూరుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. ఈనెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, సంబంధిత ఒరిజినల్ మేనేజ్‌మెంట్ లేఖలను కార్యాలయంలో అందజేసిన వారి పేర్లనే మొదటి జాబితాలో పరిశీలించనున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) బి. జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న అక్రెడిటేషన్ల కాలపరిమితి ఏప్రిల్ 30తో ముగియనున్న నేపథ్యంలో, నూతన కార్డుల జారీ కోసం ఈ గడువును నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.అక్రెడిటేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, 20వ తేదీ తర్వాత అందే దరఖాస్తులను రెండో విడతలో కమిటీ పరిశీలనకు పంపిస్తామని స్పష్టం చేశారు. కేవలం అసలైన (ఒరిజినల్) మేనేజ్‌మెంట్ లేఖలనే పరిగణనలోకి తీసుకుంటామని, జిరాక్స్ లేదా కలర్ జిరాక్స్ పత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని డీపీఆర్ఓ తేల్చి చెప్పారు. అర్హత కలిగిన జర్నలిస్టులు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను అనుసరించి సకాలంలో దరఖాస్తులు సమర్పించి, ఈ ప్రక్రియలో సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# సీఎం సభను .. జయప్రదం చేయాల్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## పథకాలు జీర్ణించు కోలేక బీఆర్ఎస్ విష ప్రచారం

జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ న్యూస్:



కాటారం మండలం నస్తూరుపల్లిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతులు, మహిళలు, యువత, కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాల యంలో డీసీసీ అధ్యక్షుడు కర్ణాకర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మేడిగ డ్డను సందర్శించి ప్రాజెక్టులోని లోపాలను ప్రజలకు వివరించనున్నారని తెలిపారు. నస్తూరుపల్లిలో జరిగే సభకు సుమారు లక్షమంది హాజరవుతారని అంచనా వేశామని పేర్కొన్నారు. సభలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎంపీ కావ్య తదిత రులు పాల్గొంటారని చెప్పారు. రైతు భరోసా నిధులను సభ వేదికగా విడుదల చేసి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు.

### సోషల్ మీడియాలో బీఆర్ఎస్ విష ప్రచారం

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి చేరుతుండటాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. తుమ్మిడి హెట్టి వద్దడ్యామ్ నిర్మించాలని నిపుణులు సూచించిన ప్పటికీ, కేసీఆర్ నిర్ణయంతో మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మించారని ఆరోపించారు. రూ.35 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన పనులను డిజైన్ మార్చి దాదాపు లక్ష కోట్లకు పెంచారని విమర్శించారు. జిల్లాలో ప్రాజెక్టు నిర్మించినా భూపాలపల్లికి ఒక్క చుక్క నీరు అందలేదని, ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ వద్ద భూమి సడలిన స్వభావం (లూజ్ సాయిల్) ఉన్నప్పటికీ నిర్మాణం చేపట్టడం అవివేకమన్నారు. సీఎం మేడిగడ్డ పర్యట నరోగత ప్రభుత్వ అవినీతి బయటపడుతుందనే భయంతో బీఆర్ఎస్ బురదజల్లే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. రైతాంగానికి న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు దేవన్, పీసీసీ సభ్యులు మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు కురుమిళ్ళ శ్రీనివాస్,సహదేవ్, రాధ, నాయకులు ఆకుల మహేందర్, దాట్ల శ్రీను, పృధ్వి, తోట రంజిత్, విజయ్, సురేష్, పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం

## మంథని ఏఎంసీ చైర్మన్ కూడుదుల వెంకన్న

## సాగునీటి సౌకర్యం బాగుండటంతో పెరిగిన వరి దిగుబడి.. అన్ని ఏర్పాట్లు సిద్ధం

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామన్న మార్కెట్ కమిటీ

మంథని ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):



మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చైర్మన్ కూడుదుల వెంకన్న అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి సాగునీటి సౌకర్యం ఆశాజనకంగా ఉండటంతో నియోజకవర్గంలో వరి ధాన్యం దిగుబడి అధికంగా వచ్చిందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి సౌకర్యాలతో పాటు ధాన్యం తూకంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, సభ్యులు మంథని సదానందం, కనబోయిన ఓదెలు, ఎండీ అంకుస్, రేగల్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య మరియు రైతులు శీలం సత్యనారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి, బొడ్డు రాధా, బందెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా మల్లన్న పట్నాలు

## హుజురాబాద్ మండలం సిర్సపల్లిలో మల్లన్న దేవాలయం సమీపంలో డంపింగ్ యార్డ్.

## భారీ మల్లన్న పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.







హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 19, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కువ్యతిరేకంగా ఐలోని మల్లన్న దేవాలయం సమీపంలో భారీగా మల్లన్న పట్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మల్లన్న దేవాలయం పవిత్రతకు భంగం కలిగే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అసలు అంగీకరించలేము. ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు దుర్వాసన, కాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు పంట భూములు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది అని అన్నారు. అదేవిధంగా మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం,పర్యావరణం, దేవాలయ పవిత్రత అన్నీ ముఖ్యమైనవి. ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదు.ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. అవసరమైతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, రైతులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు

## 60వ డివిజన్ మారుతీ నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్

## ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కట్టుబడి ఉన్నారు

## ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం మనాలి ఠాగూర్

రామగుండం ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)





గోదావరిఖని లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్ మారుతీ నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు డివిజన్ లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు ఇతర ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు వివరించగా, వాటిని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అదేవిధంగా, డివిజన్ లో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు

# మంథని అభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబుకు బీజేపీ బహిరంగ లేఖ

### మెడిగడ్డ పర్యటన బలప్రదర్శన కోసమేనా నిలదీసిన బీజేపీ నాయకుడు చల్లా నారాయణ రెడ్డి

### భూనిర్వాసితుల నష్టపరిహారం, పెండింగ్ ప్రాజెక్టులపై 11 డిమాండ్లతో లేఖ విడుదల


**మంథని ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడిగడ్డ పర్యటన కేవలం మంత్రి శ్రీధర్ బాబు బలప్రదర్శన కోసమేనని బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లా నారాయణ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి 11 ప్రధాన డిమాండ్లతో కూడిన బహిరంగ లేఖను ఆదివారం విడుదల చేశారు.

మేడిగడ్డ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన అంబట్ పల్లి, సురారం తదితర గ్రామాల రైతులకు ఎకరాకు ?20 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కొందరికి ?12 లక్షలు ఇచ్చి, మరికొందరికి కేవలం ?5 లక్షలే ఇవ్వడం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును 17 ఏళ్లుగా పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల 17 పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు ?2.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. కాటారంలో కనీస వైద్య సదుపాయాలు లేక రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని, అక్కడ వంద పడకల ఆసుపత్రిని తక్షణమే మంజూరు చేయించాలని కోరారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండి కూడా మంథని ప్రాంతానికి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని విమర్శించారు. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీజేపీ తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని చల్లా నారాయణ రెడ్డి స్పష్టం చేశారు



ఇట్లు
చల్లా నారాయణ రెడ్డి,
తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ,
స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,
మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, కరీంనగర్.



బహిరంగ లేఖ

శ్రీయుత గౌరవనీయులైన ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారికి నమస్కారం.

ఈనెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మేడిగడ్డ పునరుద్ధరణ మరియు బల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా కాళేశ్వరానికి తీసుకొస్తున్నారు.


1. మేడిగడ్డ ప్రాజెక్టు కిందా నష్టపోతున్న భూనిర్వాసితులకు ఆ ప్రాంతంలో భూములు కోల్పోయిన అంబట్ పల్లి, సూరారం,బొమ్మాపూర్,కుదురుపల్లి, బెగ్లూరు, అన్నారం, బీరసాగర్, కన్నెపల్లి, ఎడపల్లి,మహాదేవపూర్ గ్రామ రైతులు గోదావరి ముంపుకు గురై భూమి కోల్పోతున్న రైతులకు 20లక్షలు నష్టపరిహారం ఇప్పించాలి.

■గతంలో అంబట్ పల్లి గ్రామ రైతులకు 10-12లక్షల నష్టపరిహారం అందించి, కన్నెపల్లి, కాళేశ్వరం, అన్నారం గ్రామ రైతులకు అదే భూములకు కేవలం 5లక్షలు మాత్రమే నష్టపరిహారం అందించారు. వారికో న్యాయం వీరికో న్యాయమా...?

■ముఖ్యమంత్రి గారి సొంత నియోజకవర్గం కొడంగల్ లో ఒక ఎకరాకు 25లక్షలు నష్టపరిహారం ఇచ్చారు. మన ప్రాంత ప్రజలకు ఎందుకు ఇవ్వరు.ఇప్పిస్తానని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో ప్రకటింపజేయాలి.

2. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా 2009లో ప్రారంభించారు.

■ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా విలువ కేవలం 600 కోట్లు, ఆ చిన్న కాళేశ్వరం సంపూర్ణంగా పూర్తి చేయడానికి మీకు 17 సంవత్సరాల సమయం సరిపోలేదా...?



■మీరు రెండుసార్లు మంత్రిగా,ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కూడా ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయారు.

■ఈ ప్రజలకు దాదాపుగా 17 పంటలు నష్టపోయేలా చేశారు.

■ మన ప్రాంత ప్రజలకు సంబంధించిన 40వేల ఎకరాలకు సాగు నీరు అందించే చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ని,17 సంవత్సరాల్లో మీరు కేవలం మీటింగులు, సర్వేలకు మాత్రమే పరిమితం చేసి ఆ ప్రాజెక్టును, రాజకీయ స్వలాభం కోసం వాడుకున్న ఆ ప్రాజెక్టును,ఇప్పటికైనా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు మీద శ్రద్ధ చూపెట్టి రివైసుడ్ ఎస్టిమేషన్ చేసి అమౌంట్ సాంక్షన్ చేసి అట్టి డబ్బును రిలీజ్ చేసి జూన్ మాసం వరకు పూర్తి చేసి ఈ సంవత్సరం అయిన మన ప్రాంత ప్రజలకు వ్యవసాయ సాగు నీరు అందించాలి.


■ ప్రాజెక్ట్ లో భూనిర్వాసితులకు నష్టపరిహారంగా కొత్తపల్లి, ధన్వాడ, కాటారం, గారెపల్లి, రుద్రారం, పోతుల్వాయి ప్రాంత రైతులకు ఒక ఎకరాకు 2,25,000/- ఇప్పించారు.

■మీరు ఆనాడు మంత్రిగా మీ సొంత భూమి గాదె చేను సర్వే నెంబర్ 125లో గల 9.20 గుంటలకు గాను ఒక ఎకరాకు 3,50,000/- రూపాయల తీసుకున్నారు.

■ఇప్పటికి కూడా కొత్తపల్లి, గారెపల్లి గ్రామాలకు చెందిన రైతులకు నష్టపరిహారం అందించలేదు.

■మీకు ఒక న్యాయం రైతులకు ఒక న్యాయమా, ఇంక చిన్న కాళేశ్వరం పనులు పూర్తి కాలేదు కనుకా భూ నిర్వాసితులకు ఎకరానికి 20లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇప్పించాలి.

3. ఐదు మండలాల కూడలి అయిటువంటి కాటారం మండల కేంద్రంలో సొంత కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అబ్బాస్ అనే వ్యక్తికి గుండెపోటు వస్తే హాస్పిటల్ వెళితే హస్పిటల్ లో కనీస వైద్య సదుపాయాలు లేక ECG, 2D ఇకో సౌకర్యం లేక RMP డాక్టర్ దగ్గరకు వెళితే గ్యాస్ సమస్య ఉందని టాబ్లెట్ ఇచ్చి పంపిస్తే అతను గుండెపోటుతో మరణించాడు. అలా వందలాది మంది మరణించారు.



■ మీరు మంత్రిగా ఉన్న సొంత మండలంలో ఒక వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ప్రాంత ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని వెంటనే వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపనకు నిధులు మంజూరు చేయించి ముఖ్యమంత్రి గారితో ప్రకటింపజేయాలి.


4. పాత తాలూకా అయినటువంటి మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రికి కీ.శే.శ్రీపాద రావు గారి పేరు పెట్టుకున్నారు. హాస్పిటల్ బిల్డింగ్ శిథిలావస్థలో, భూతు బంగ్లాలాగా ఉంది. కనీసం దాన్ని పట్టించుకునే నాధుడే లేడు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి మీ నాన్నగారి పేరు మీద ఉన్నటువంటి ఆ హాస్పటల్ ని 50 పడకలతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి చేయాలి.

5. ఈ ప్రాంతంలో నర్సింగ్ కళాశాల లేక దళిత,ఆదివాసి, గిరిజన బిడ్డలు చదువుకోడానికి వరంగల్ మరియు కరీంనగర్ లో ప్రైవేట్ కాలేజీల్లో వేలాది రూపాయలు అప్పులు చేసి చదువుకుంటున్నారు.

■ ఈ నియోజకవర్గంలో మంథని ప్రాంతంలో మరియు కాటారం మండల కేంద్రంలో 2నర్సింగ్ కళాశాలలు మంజూరు చేయించవి సీఎం గారితో ప్రకటింపజేయాలి.

6. మీరు ప్రాతినిత్యం వహిస్తున్నటువంటి మీకు రాజకీయ జన్మనిచ్చినటువంటి మీ సొంత మండలం కాటారం మండల కేంద్రంలో ఇప్పటివరకు ఒక్క బస్టాండ్ లేదు, మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.కావున వెంటనే మరుగుదొడ్లు మరియు మోడల్ బస్టాండ్ నిర్మించడానికి నిధుల మంజూరు చేయించి ముఖ్యమంత్రి గారితో ప్రకటింపజేయాలి.

7. మరొక ప్రధాన సమస్య తాడిచెర్లలో ఉన్నటువంటి AMR కంపెనీ ఓపెన్ కాస్ట్ లో నష్టపోయిన భూ నిర్వాసితులకి నష్టపరిహారాన్ని అందించుకుంటూ ఇంటికి ఒక ఉద్యోగం ఇప్పిస్తామని ఎన్నికల ముందు mlc విజయశాంతి గారిని తీసుకువచ్చిహామీ ఇచ్చిన శ్రీధర్ బాబు గారు



AMR కంపెనీ యాజమాన్యం వారితో కుమ్మక్కై లక్షలాది రూపాయలకు ప్రాంతేతరులకు ఆఫీసర్ల ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు.

■ప్రాంతీయులైన తాడిచర్ల మండల ప్రజల టెంపరరీ ఉద్యోగాలు ఇచ్చి కూలీలుగా మార్చారు. ఇప్పటికైనా ఇక్కడ నష్టపోయిన, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ లు చేసిన నిరుద్యోగ ఖాళీగాఉన్న ఉద్యోగాలు ఇప్పించాలి.

8. మీరు ఆనాడు ఓటమి భయంతో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఉండి ఆరు గ్యారంటీలు, 66మోసపూరిత వాగ్దానాలు, 420 అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేసినావు.

■మీ అధినాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారిని మేడిగడ్డ ప్రాజెక్ట్,మంథని నియోజకవర్గానికి తీసుకుని వచ్చి గెలిపిసినావు

9. ఎన్నికల ముందు కాళేశ్వరాన్ని మరో కాశిగా ఏర్పాటుచేస్తామని , కాళేశ్వరం గోదావరిలో బోటింగ్ మరియు టూరిజం ఎకో స్పాట్ గా తయారు చేస్తానని ఎన్ని కోట్లు అయినా మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు కదా...?

■ ఇప్పుడు మీ సతీమణి గారే దేవాదయ శాఖ కార్యదర్శిగా ఉన్నారు. మన ప్రాంతంలో ఉన్నటువంటి ప్రసిద్ధ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి క్షేత్రాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేకపోతున్నారు. మీ మాయ మాటలతో దేవుణ్ణి కూడా మోసం చేస్తారా శ్రీధర్ బాబు గారు...?

■కాళేశ్వరంలో ఎకో టూరిజం ప్రాజెక్ట్ సాంక్షన్ చేయించి ముఖ్యమంత్రి గారితో ప్రకటింపజేయాలని బీజేపీ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

10. దాదాపు మన మంథని నియోజకవర్గానికి చెందిన 20వేల మంది యువత ఉపాధి లేక వరంగల్, కరీంనగర్,హైదరాబాద్ నగరాలలో స్విగ్గి , జోమోటో, రాపిడో, క్యాబ్ డ్రైవర్లు గా జీవనం సాగిస్తున్నారు.

## తెలంగాణ సత్తెమ్మ పాడే మోసిన... బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్: కేటీఆర్

### తెలంగాణ ఉద్యమ బిడ్డ సత్తెమ్మ మృతి...

### అంత్యక్రియలకు హాజరైన కేటీఆర్, చల్మెడ.

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ గ్రామంలో విషాదం నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ నిఖాసైన కార్యకర్త, ఉద్యమ బిడ్డ తెలంగాణ సత్తమ్మ మరణం పార్టీకి తీరని లోటు, తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను భుజానకి ఎత్తుకొని నడిచిన సత్తమ్మ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్యమ్మ భౌతిక కాయానికి కేటీఆర్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహ రావు తదితరులు నివాళు లర్పించారు. ఆమె పాడే మోసి అంతిమ సంస్కారాల్లో స్వయంగా పాల్గొని కార్యకర్తల పట్ల తమకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. గతంలో మిడ్ మానేరు ప్రాజెక్టులో తంగళ్ళపల్లి మండలం చిర్లవంచ గ్రామం ముంపుకు గురైనప్పుడు నిరాశకు గురైన సత్తెమ్మకు రగుడు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించి, పార్టీ అండగా నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచలో నివసిస్తున్న ఆమె కుటుంబ సభ్యులను, నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. సత్తెమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన వారి లో తోట ఆగయ్య, తుల ఉమా, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, హరి చరణ్ రావు, మేకల రవి, రంగు రాములు, ముత్త మహేష్, మరియు ఇతర సీనియర్ నాయకులు ఉన్నారు, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా తెలంగాణ వాదిగా సత్తెమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు.



## అన్ని దానాలలో కెల్లా... అన్నదానం మిన్న: మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో దాతల సహకారంతో గత ఐదు సంవత్సరాలుగా పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం సాగుతుంది. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు అన్నదాన సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ లో విశిష్ట సేవలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులను సన్మానించడం జరిగిందని, మధు మహేష్ తెలిపారు .ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో కరోనా సమయము నుండి నేటి వరకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ గణపతి, రాజన్న ,భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అనార్థలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అలాగే గత ఐదు సంవత్సరాలుగా అన్నదాన సేవా కార్యక్రమాలకు విరాళాలు అందిస్తూ ,ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు శ్రేయోభిలాషులకు మరియు ప్రతిరోజు క్రమం తప్పకుండా పత్రికలలో ప్రచురిస్తున్న పాత్రికేయ మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే ట్రస్ట్ ద్వారా చేసే కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ట్రస్టు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మధు కవిత, తోటరాజు,( కౌన్సిలర్ )డాక్టర్ బెజ్జంకి రవీందర్ ,మహమ్మద్ అబ్దుల్ రఫీక్ ,ఒద్యాల వేణు, పొలాస రాజేందర్, నక్క వేణు, గజ్జల శ్రీనివాస్, సగ్గు రాహుల్, పశుల శ్రీధర్, ఏలేశ్వరపు సాయినాథ్, మఠం శివకుమార్, సిన్నన్ ముబారిక్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ డప్పు కళాకారుల సంఘం గోడపత్రిక ఆవిష్కరణ

**కోయిలకొండ ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ**

తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర మహాసభల గోడపత్రికలు, కరపత్రికలను ఆ సంఘం రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులు ఆదివారం మండల కేంద్రమైన కోయిలకొండలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ డప్పు కళాకారుల సంఘం న్యాయమైన డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో జరిగే డప్పు కళాకారుల సంగం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని వారు తెలిపారు. కోయిలకొండ మండలం నుంచి డప్పు కళాకారులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలయ్య, జిల్లా అధ్యక్షులు కొండయ్య, మండల అధ్యక్షులు హరీష్, సంఘం నాయకుడు పానుగంటి నాగేష్ , ఆంజనేయులు, పానుగంటి రాములు, నందు టైలర్ వడన్న, డప్పు నరసింహులు, అజయ్, రవికుమార్, పి స్వామి, మహేష్, కురుమయ్య, హనుమంతు, రాములు తదితరులు పాల్గొన్నారు.



## కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను సమీక్షించిన: ప్రభుత్వ విప్






**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం పరిధిలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల రైతులకు సాగు, తాగు నీటికి ఎంతో ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను జిల్లా ఇరిగేషన్ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ వీపు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచి రైతులకు నీరు అందించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మూడు మండలాల రైతులకు సాగునీటి కష్టాలు తప్పడంతో పాటు తాగునీటి సమస్య కూడా పరిష్కారం అయితుందని పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైంది!!

### పంది కడుపులో జన్మించిన ఏనుగు పిల్ల!!

### నాగర్ కర్నూల్ జిల్లాలో వింత సంఘటన





**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**

భవిష్యత్తులో జరగబోయే ఇంత ఘటనలు ముందుగానే తన కాలజ్ఞానం ద్వారా ప్రపంచానికి కాలజ్ఞానం రూపంలో చాటి చెప్పిన శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం నిజమైంది!! నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో పంది కడుపులో ఏనుగు పిల్ల జన్మించింది. అదే గ్రామానికి చెందిన పందుల వ్యాపారి కూరాకుల వెంకటయ్య అనే వ్యక్తి మొత్తం ఏడు పందుల లో రెండు పందులు చనిపోగా ఒక పంది కడుపులో ఏనుగు పిల్ల ఆకారంలో అచ్చం ఏనుగు జన్మించింది. ఈ ఘటన తెలుసుకున్న ఆ గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందులో వ్యాపారి వెంకటయ్య ఇంటికి బారులు తీరి పంది కడుపులో జన్మించిన ఏనుగు పిల్లను చూసి ఆశ్చర్యానికి గురవుతూ పూర్వం శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం అక్షరాల నిజమైందని ప్రజలు ప్రగాఢ నమ్మకాన్ని విశ్వాసాన్ని పొందారు. ఇప్పటికే ప్రపంచంలో భవిష్యత్తులో జరగబోయే విషయాలను ముందుగానే తన కాలజ్ఞానం ద్వారా చెప్పిన అనేక వింత ఘటనలు నిజం అయ్యాయి. అందులో ఈ సంఘటన కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందజేత

**జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 19, ప్రజా ప్రతిభ**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాణి పెట్ గ్రామానికి చెందిన బోయ మల్లేష్ కొద్దిరోజుల క్రితం కొత్తపల్లి దగ్గర జరిగిన బైక్ కారు ఆక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది.దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి కి సమాచారంఅందించారు.వెంటనే స్పందించిన మాజీ మంత్రి గారు బాధిత కుటుంబానికి 15,000/- వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య రేణుకకు స్థానిక నాయకులతో కలిసి అందజేసిన మాజీ ఎంపీపీ సుదర్శన్ బరిగెల,మాజీ సర్పంచ్ నిరంజన్, గ్రామ కమిటి అధ్యక్షులు అమిర్ నాయకులు షబ్బీర్,జగన్ మగ్బుల్, కలిమ్,రహేమాన్, పాషా,నర్సింహా తదితరులు పాల్గొన్నారు



### జూలపల్లి మండల్
# కుమ్మరికుంట గ్రామ సర్పంచ్

**సూర ప్రభుదాస్‌ని నూతనంగా సర్పంచ్ గా ఎన్నిక**



**రామగుండం ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల్ కుమ్మరికుంట గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్ ని నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అలాగే సర్పంచ్ కి భారత రాజ్యాంగ పుస్తకము ప్రధానం చేసి శాలువ తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఆలయ ఫౌండేషన్ తరపున ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కుమ్మరి కుంట గ్రామం లో ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, కొప్పుల శ్రీధర్, కొంకటి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

# సుందిల్లా గ్రామంలో
## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామివారిని దర్శించుకున్న

**ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్**

**ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేసిన మనాలి ఠాగూర్**






**రామగుండం ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**

రామగిరి మండలం సుందిల్లా గ్రామంలో ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించారు

## 40 ఏళ్ల తర్వాత....
## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**కల్వకుర్తి ఏప్రిల్ 19, (ప్రజా ప్రతిభ ) ;**

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని ఊర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్య సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు చెన్న కిష్టారెడ్డి , శివన్న , మనోహర్ రావు , వనజదేవికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 40 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు బీరువా వితరణ చేయడం జరిగింది.పూర్వ విద్యార్థులు అబ్దుల్ జబ్బార్, దత్తాచారి, ఆంజనేయులు, కృష్ణయ్య, కృష్ణా రెడ్డి, వహీద్, శ్రీనివాస్ గౌడ్, యూసుఫ్ పాషా, వెంకటేశ్వర రెడ్డి, శాయి రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రబ్, పాషా, విష్ణుమూర్తి, భాగ్యమ్మ, సుగుణ తదితరులు ఉన్నారు.

# వేములవాడలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.**

**సాగును పండగ చేయడమే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లక్ష్యం,**

**రైతులకు మద్దతు ధరతో పాటు అన్ని వసతులు..**

**రేపటి నుంచి రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు: పుల్కం రాజు.**

**దళారులను నమ్మి మోసపోవద్దు, ప్రభుత్వ కేంద్రాల్లోని ధాన్యం అమ్ముకోవాలి.. రైతన్నలకు పిలుపు.**



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నీ బాలానగర్ లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలని సాగును పండుగల మార్చాలన్నదే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ వ్యక్తి ఆది శ్రీనివాస్ ప్రధాన ఆశయమని, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు స్పష్టమైన విజన్ ఉందన్నారు. ముఖ్యంగా రైతాంగానికి సాగునీరు అందించడంలోనూ పండించిన పంటను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసేలా మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంలో ఆది శ్రీనివాస్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ విప్ హోదాలో రాష్ట్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గానికి గరిష్టంగా నిధులు తీసుకువస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలన్న లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ, గోన సంచులు వంటి వసతులను ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు అధికారులు సిద్ధం చేశారని తెలిపారు. రేపటి నుండి రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వాన్ని అన్నారు. నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ పనులు వేగవంతం అయ్యాయని రైతులకు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ˆేములవాడ, నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలని రైతే రాజుగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం, రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఊరూరా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరలను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. రైతుకు సాగు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానీ దేనిని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులను ఆదుకుంటాం

**15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ చేయించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి**

**జర్నలిస్టులకు బాండ్లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే**



**కోయిలకొండ ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ**

కోయిలకొండ మండలంలో వివిధ పత్రికలలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఆదివారం మండల కేంద్రమైన కోయిలకొండలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి తన సొంత నిధులతో 15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ చేయించి జర్నలిస్టులకు బాండ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులను గౌరవిస్తూ వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే జర్నలిస్టులకు 15 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ చేయించడంతో జర్నలిస్టులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. జర్నలిస్టు వృత్తిలో దాదాపుగా కోయిలకొండ మండలంలో 20 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి మా వృత్తికి విలువనిస్తూ మమ్మల్ని ఆదుకోవడానికి ఉచిత ఇన్సూరెన్స్ చేయించినందుకు ఆయనకు ఎప్పటికి రుణపడి ఉంటామని మండల జర్నలిస్టులు అన్నారు. ఇంత కాలానికి మమ్మల్ని గుర్తించిన మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి మండల జర్నలిస్టులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి కృష్ణ, మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భీమ్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మోదీపూర్ రవి, మల్లయ్య యాదవ్, షమీం, గార్లపాడు సర్పంచ్ ఆంజనేయులు, కే రాజు, పి లక్ష్మీనారాయణ గౌడ్, ఎం భరత్ కుమార్, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు యాదవ్, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ ఎస్సైగా వెంకటేష్ గౌడ్ బాధ్యతలు

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేర్ మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా వెంకటేష్ గౌడ్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ యుగంధర్ రెడ్డి ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి విఆర్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో వనపర్తి పట్టణ టౌన్ ఎస్సైగా, ఖిల్లా గణపురం పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేసిన వెంకటేష్ గౌడ్ నాగర్ కర్నూలు జిల్లాలోని లింగాల పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న సందర్భంగా ఆయన ను పెబ్బేరు ఎస్సైగా బదిలీ చేశారు. శాంతిభద్రతల విషయంలో గతంలోనే పోలీస్ శాఖలో మచ్చలేని అధికారిగా పేరు పొందుతూ నల్లమల్ల అడవి ప్రాంతంలో గిరిజన గిరి పుత్రులతో ఆయన సేవలు విశిష్టంగా అందిస్తూ లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఆయన పేరు ప్రతిష్టలు పొందారు. అలాంటి ముక్కుసూటి మనిషి పోలీస్ శాఖలో అంచలంచెలుగా ఎదగాలని పెబ్బేరు మండలంలోని శాంతిభద్రతల విషయంలో ఆయన శక్తివంతం లేకుండా కృషి చేస్తారని ఆ మండల ప్రజలు ఆశిస్తున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ తో పాటు జై గౌడ ఉద్యమ నాయకుడు సుగూరు రాజశేఖర్ గౌడ్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకుడు గౌడ సంఘం నాయకులు నూతన ఎస్సై వెంకటేష్ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అంకితభావంతో పనిచేసే ఎస్సైగా వెంకటేష్ గౌడ్ గతంలో వనపర్తి జిల్లాల్లో ఎంతో పేరు ప్రతిష్టలు పొందినట్లు ఆయన సేవలు ఈ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోలీసులకు సహకరించాలని రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. పెబ్బేర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న వెంకటేష్ గౌడ్ ను ప్రజా ప్రతిభ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి రవిశంకర్ గౌడ్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఇటీవల బదిలీపై పెబ్బేరు ఎస్సైగా వెంకటేష్ గౌడ్ అనే వార్త కథనాన్ని స్పందిస్తూ ఆయన కొంత ఆలస్యమైన కూడా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని అన్నారు.




# జనాభాలో ముది"రాజు"లు ముందంజ!!

## అన్ని రంగాలలో వెనుకబాటు

## దుస్థితి మారదు దుర్మార్గం తీరదు!!

## జనాభా ప్రాతిపదికన గుర్తింపు ఇవ్వాలి

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సామాజిక వర్గాల జనాభా లెక్కలు ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణ సర్వే వివరాలను వెల్లడించింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 37.01.072 జనాభా లో అత్యధికంగా 20.29.001 మంది బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉన్నట్లు ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో వెల్లడైంది ఇందులో అత్యధికంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ముది "రాజు"లు ఉమ్మడి జిల్లాలోని జనాభాలో సింహభాగం ముదిరాజు సామాజిక వర్గమే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. జనాభాలో ముదిరాజులు ముందంజలో ఉన్నప్పటికీ సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయపరంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోయారు. సామాజిక సర్వేలో మొత్తం 54. 82% బీసీలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రాజకీయ పదవులలో బీసీ ప్రజాప్రతినిధులు వెనకంజలో ఉన్నారు. 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కేవలం ఈ రాష్ట్రంలో 20 మంది ఎమ్మెల్యేలు మాత్రమే బీసీలుగా ఉన్నప్పటికీ పార్లమెంటు సభ్యులుగా రాష్ట్రవ్యాప్తంగా నలుగురు బిసి పార్లమెంటు సభ్యులు ఉన్నారు. జనాభాకు తగిన పదవులు దక్కకపోవడం బాధాకరం. జనాభాలో 54 శాతం కలిగిన బీసీలు చట్టసభల్లో కేవలం 16 శాతం మాత్రమే పదవులు అనుభవిస్తున్నారు. సగానికి సగం జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ముదిరాజులు ఉన్నప్పటికీ రాజకీయ రంగాలలో అన్ని రంగాలలో వెనుకబడి పోయారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక కులగణ రిపోర్ట్ ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఓసి జనాభా 2.99.406 మంది కాగా 8.03 శాతం నమోదు అయింది మెజార్టీగా ఓసి సామాజిక వర్గంలో రెడ్డి కమ్యూనిటీ ప్రజలు అధిక మొత్తంలో ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా జనాభా లెక్కల ప్రకారం బీసీల తర్వాత రెండో స్థానంలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు 1.04.613 మంది కాక ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు 16.873 బంజారా ఎస్టి సామాజిక వర్గానికి చెందిన జనాభా 12.127 మంది ముదిరాజ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు 1.34.794 యాదవ కమ్యూనిటీ వర్గానికి చెందిన ప్రజలు 94.144 రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జనాభా 44.825 ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారీగా జనాభాను పరిశీలిస్తే నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన జనాభా 1.26.990 కాగా మాల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు 56 వేల 426 ఉన్నారు. అదేవిధంగా బంజారా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు 96, 053 మంది కాగా ఎరుకల ఎస్పీ సామాజిక వర్గానికి చెందిన జనాభా 8.073 చెంచులు 8.739 బీసీ ముదిరాజ్ జనాభా 95 వేల 079 ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన జనాభా 47 వేల 021 కాగా ఆర్యవైశ్యులు 12.083 ఉన్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన జనాభా 91.157 కాగా మాదాసి కురువ ఎస్సీ జనాభా 8.076 ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన జనాభా 5.703, బంజారా ఎస్టి జనాభా 48 వేల 978 ఎరకల ఎస్టీ జనాభా 5.373 వాల్మీకి బోయ బీసీ జనాభా 79 వేల 364 కాగా ముదిరాజ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన జనాభా 65 వేల 605 గా నమోదు అయ్యారు. అదేవిధంగా యాదవ బిసి సామాజిక వర్గానికి చెందిన జనాభా 79, 140 రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓసి జనాభా 34.319 వైశ్యులు 7.114 ఉన్నారు. బీసీ జనాభా తర్వాత ఎస్సీ సామాజిక వర్గంలో అత్యధిక సింహం 70 శాతం మాదిగ జనాభా ఉన్నట్లు తేలింది.అదేవిధంగా గద్వాల జిల్లాలో 83.13 శాతం నమోదు కాగా వనపర్తి జిల్లాలో 78. 86% మహబూబ్నగర్ జిల్లాలో 71.88 నారాయణపేట జిల్లాలో 71.18 నాగర్ కర్నూల్ జిల్లాలో 62.42% జనాభా ఉన్నట్లు సామాజిక సర్వే ద్వారా బయటపడింది. గద్వాల జిల్లాలో అత్యధికంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకి బోయ పూర్వ యాదవులు ఎక్కువ శాతం జనాభాగా నమోదు అయ్యారు. సామాజిక ఆర్థిక కుల గణ సర్వేలో తప్పుడు లెక్కలు ఉన్నాయని బిసి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. బీసీలను రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా అణగదొక్కడానికి ఈ ప్రభుత్వం చేపట్టిన సామాజిక సర్వేలో పచ్చి మోసం జరిగిందని 2024లో చేపట్టిన సమగ్ర కులగన సర్వేలో బీసీల వివరాలు అసంపూర్తిగా ఉన్నాయని ఈ రాష్ట్రంలో బీసీలు 52% జనాభా ఉందని 2015లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగన సర్వే ఆధారంగా తేలినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఈ సర్వేలో 46% ఎలా ఉంటారని బిసి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ కులగణ సర్వేలో బీసీల తక్కువ చూపించడం బీసీలను రాజకీయంగా ఎదగకుండా అణచివేయడానికి ఈ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీసీ సంఘాలు మండిపడుతున్నాయి. రాష్ట్రంలో 3.54 కోట్ల జనాభాలో 133 బీసీ కులాలకు జనాభాను కేవలం 46.25% మాత్రమే చూపించడం దారుణమని ఈ సర్వే ఎక్కడ పొంతన లేకుండా ఉందని అంకెల గారడిగితే ప్రజలను మభ్య పెట్టడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రను రాబోయే రోజుల్లో బీసీ సంఘాలు ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వాన్ని రాజకీయంగా అగ్రవర్ణాలను బొంద పెట్టడం ఖాయమని బీసీ సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ముఖ్యంగా తీసి సామాజిక వర్గాలలోని ముదిరాజ్ ముద్దు బిడ్డలకు రాజకీయ పదవులు ఇవ్వాలని అప్పుడే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి బయటపడుతుందని ఉమ్మడి జిల్లాలోని అత్యధిక జనాభా గలిగిన బీసీ ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. త్వరలో జరగబోయే మండల పరిషత్తు ఎన్నికలతో పాటు కార్పొరేషన్ పదవులు చైర్మన్ పదవులు బీసీ సామాజిక వర్గాలకు కేటాయించాలని డిమాండ్ వినిపిస్తుంది.

# జనాభాలో ఫస్ట్!! పదవులలో లాస్ట్!!

## బీసీ ముదిరాజులకు రాజకీయ పదవులు ఇవ్వాలి

## ముదిరాజు ముద్దుబిడ్డ "పగిడాల" పదవిపై ఆశలు

## కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం విద్యలు చేసిన సామాజిక కులగణ జనాభా లెక్కలు ప్రకారం అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గంలోని ముదిరాజు ముద్దు బిడ్డలకు అధికార కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇతర రాజకీయ పదవులు ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఉమ్మడి జిల్లాలోని ముదిరాజు బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని 17 కులాల అభివృద్ధికి సంబంధించిన కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఫెడరేషన్ల నియామకం కోసం వేగంగా అడుగులు ముందుకు వేస్తూ తొందరలోనే వివిధ కులాలకు చెందిన చైర్మన్ పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజా టాక్టరు ప్రజా మనిషిగా ప్రజల కోసం నిరంతరం వైద్య సేవలతో పాటు సామాజిక కేవలం అందిస్తూ వేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు గుండెల్లో నిద్రపోతున్న బీసీ ముదిరాజు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డికి చైర్మన్ పదవి ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లాతో పాటు వనపర్తి జిల్లా లోని బిసి కుల సంఘాల నాయకులు అత్యధికంగా జనాభా కలిగిన ముదిరాజు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికలలో ముదిరాజు వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేల గెలుపు కోసం ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకంగా పనిచేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక బలమైన బీసీ ముదిరాజ్ నాయకుడుగా 1995 నుంచి పగిడాల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ పేరుతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ విలువైన ఆపరేషన్ నిర్వహిస్తూ గ్రామాలలో గీత వైద్య శిబిరాల పేరుతో సామాజిక కార్యక్రమాలను నిర్వహించి ఆ నియోజకవర్గంలో బలమైన బీసీ నాయకుడుగా ఆయన పేరు తెలుసుకోవడం విశేషం ఒక ప్రైవేటు ఆసుపత్రి ఏర్పాటు చేసి కొల్లాపూర్ నియోజక వర్గం తో పాటు వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రిలో ఇప్పటికీ నాణ్యమైన వైద్యం అందిస్తూ ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడుగా వైద్య వృత్తిలో కొనసాగుతూ అంచలంచెలుగా రాజకీయ నాయకుడిగా ఎదిగినప్పటికీ అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ బీసీ ముద్దుబిడ్డకు ఎందుకు పదవులు దక్కడం లేదని ప్రశ్నలు వస్తున్నాయి. ఎంతో కాలం నుంచి ఏ పదవి లేకపోయినా కాంగ్రెస్ పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాలలో ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత ఆయనకే దక్కింది. అంతేకాక నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి గెలుపు కోసం పగిడాల శ్రీనివాసరెడ్డి పాత్ర ఎంతో కీలకంగా ఉంది. అలాంటి నాయకునికి ఇప్పటివరకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించలేదని కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గం వర్గాలలోని బీసీలు ముఖ్యంగా ముదిరాజ్ ప్రజలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఈ రాష్ట్రంలో వివిధ కులాలకు చెందిన చైర్మన్ పదవులు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తున్న నేపథ్యంలో పగిడాల శ్రీనివాస్ రెడ్డికి అవకాశం కల్పించాలని ఈ విషయంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి తో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధతో ఆయనకు రాజకీయ పదవి కేటాయిస్తూ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వివిధ రకాల బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం కులాలవారీగా జనాభాను ప్రకటించిన ప్రభుత్వం బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా వెనకబడి పోతున్నారని ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న శాసనసభ్యులు పార్లమెంటు సభ్యుల జాబితాలలో బీసీలు జనాభాకు అనుకూలంగా లేకపోవడం దురదృష్టకరమని పలువురు బీసీ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాభాలో మాత్రం 54.82% రాజకీయ పదవులలో 16% మాత్రమే బీసీ నాయకులు ఉన్నారని ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 37.01.072 మంది జనాభా ఉండగా అందులో 20.29.001 మంది బీసీలే ఉండడం విశేషం నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాతో పాటు నారాయణపేట జిల్లాలో బీసీ ముదిరాజ్ సామాజిక వర్గాన్ని చెందిన ప్రజలు అత్యధిక జనాభా కలిగి ఉన్నారు. ముఖ్యంగా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ముదిరాజు జనాభా అధికంగా ఉంది. ఆ నియోజకవర్గంలో రాజకీయంగా పగిడాల శ్రీనివాసరెడ్డికి ఎంతో పట్టు ఉంది. అలాంటి నాయకుని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు గుర్తించి కీలకమైన పదవి ఇవ్వాలని బీసీలను జనాభా కి పరిమితం చేయకుండా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషిచేసి చిత్తశుద్ధి చూపించాలని బీసీలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా ఎన్నికల ముందు బీసీల ఓట్లతో గద్దెకెక్కిన నాయకులు బీసీల పట్ల చిన్నచూపు చూస్తే రాబోయే ఎన్నికల్లో బీసీల ప్రతాపం చూపడం కన్నెర్ర చేయక తప్పదని బీసీలు హెచ్చరిస్తున్నారు.

# హిందూ సమ్మేళన సమితి చౌటుప్పల్

**చౌటుప్పల్ , ఏప్రిల్ 19(ప్రజా ప్రతిభ)**



ఈరోజు చౌటుప్పల పురపాలక కేంద్రంలో హిందూ సమ్మేళ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హిందూ సమ్మేళ సమితి అధ్యక్షులు కే వి బి కృష్ణారావు అధ్యక్షత వహించారు. మొదటిగా త్రైలింగ ప్రాంత సామాజిక సంఘటన సేవా వ్రత పూజ శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామీజీ జ్యోతి ప్రకాశం చేసి సమ్మేళను ప్రారంభించారు.

మైలావక్తగా ప్రముఖ సామాజికవేత పర్వతం సుధారాణి సమ్మేళనంలో ఉపన్యాసించారు. హిందూ సమ్మేళన ముఖ్య వక్త తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ జిన్నా సత్యనారాయణ రెడ్డి మార్గదర్శనం చేశారు. హిందూ సమ్మేళన సమితి ప్రధాన కార్యదర్శి కోసం రామ్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

## హిందూ ధర్మం విశిష్టతను

# ప్రతి భారతీయుడు తెలుసుకోవాలి

- రాంరెడ్డి పల్లి గ్రామంలో హిందూ సమ్మేళనం
- హాజరైన బీజేపీ రాష్ట్ర నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి




**కల్వకుర్తి ఏప్రిల్ 19, (ప్రజా ప్రతిభ ) ;**

హిందూ ధర్మం విశిష్టతను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని మలయాళ స్వామి, దయానంద స్వామి, హైందవ వక్త యాదిరెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని రామిరెడ్డి పల్లి గ్రామంలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భ వించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆదివారం రోజు హిం దూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు.హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్‌లో భారత్ విశ్వగురుస్థానంతో పూర్వవైభవాన్ని సంతరించుకోవడం ఖాయమన్నారు. హిందూ సమ్మేళనం సభ ద్వారా మరోసారి పౌరుల్లో ప్రేరణాశక్తిని రగిలించినట్లయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో భజనలు, భక్తి గీతాలు ఆలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓర్స్అలివేల ఆంజనేయులు, ఉప సర్పంచ్ శ్రీశైలంయాదవ్, సభ అధ్యక్షులు సాంబశివుడు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయపడిన యాదయ్య గౌడ్‌ను

# పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 19, ప్రజా ప్రతిభ**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పెద్దాపురం యాదయ్య గౌడ్ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడగా, చికిత్స పొందిన విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్యసహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని భరోసా ఇచ్చారు.ధ

## మిడ్జిల్‌లో పిఏసిఎస్ మక్కల

# కొనుగోలు కేంద్రం ప్రారంభం




**జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 19, ప్రజా ప్రతిభ**



మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్‌లో పిఏసిఎస్ మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం.రైతులకు మద్దతుగా ముందుకు వచ్చిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.మధ్య వర్తుల్లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయం సూచన.మక్కలకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు. కొనుగోలు కేంద్రం మంజూరు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ధన్యవాదాలుమిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన మక్కలకు సరైన ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు మద్దతుగా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను కొనసాగిస్తామని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, చెల్లింపులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అడిగిన వెంటనే కొనుగోలు కేంద్రం మంజూరు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పిఏసిఎస్ సభ్యులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఏటా ఇంటర్ ఫలితాలలో స్కాలర్స్ అదుర్స్

## ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు

## విద్యార్థులను సన్మానించిన చిన్నారెడ్డి

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విద్యార్థులకు శాలువతో సన్మానించారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నా రెడ్డి మాట్లాడుతూ స్కాలర్స్ కళాశాలకు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 1991 ఇప్పించానని అన్నారు. కళాశాల యజమాన్యం డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి తమ తమ సబ్జెక్టుల నైపుణ్యాలతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మీరే భవిష్యత్ భారత నిర్మాతలు కాబట్టి లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకొని ఉన్నతంగా ఎదిగి పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలని కోరారు.ఉన్నతంగా ఎదిగిన మీరు కష్టపడి చదివించిన మీ తల్లిదండ్రులను మరవకుండా ,మీకు ఉన్నత విద్యను బోధించిన ఉపాధ్యాయులను మరువకూడదు అని అన్నారు. నీటు,, జెఈఈ, ఐఐటి ఫలితాలలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించి స్కాలర్స్ కళాశాలకువనపర్తి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి మహాలక్ష్మి 993, ప్రథమ సంవత్సరం బైపిసి పల్లవి437, నిమ్రా అప్సన్437, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నర్మద 992 ప్రథమ సంవత్సరం ఎంపీసీ బన్నీ 463 మార్కులు సాధించిన విద్యార్థులను చిన్నారెడ్డి శాలువలతో సన్మానించారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్, మణిగిల్ల బాల్ రాజు, సిరివాటి సురేష్, యుగంధర్ రెడ్డి, రామ్ సింగ్ నాయక్,







# రైతు హామీల అమలులో కాంగ్రెస్ విఫలం మాజీ మంత్రి హరీష్ రావు

## 60 శాతం మందికి ఇంకా కాని రుణమాఫీ

## 20 వేల కోట్ల రైతుబంధు బకాయిలు చెల్లించాలి

## గుర్రంపోడులో బీఆర్ఎస్ శ్రేణుల గర్జన

గుర్రంపోడు, ఏప్రిల్ 19:ప్రజా ప్రతిభ

తెలంగాణలోని రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్నారై నాగులవంచ నరసింహారావు పిలుపు మేరకు, మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రైతాంగాన్ని విస్మరించిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన 20,000 కోట్ల రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని, మిగిలిన 60 శాతం మంది రైతులకు ఇప్పటికీ ఆ ఫలాలు అందలేదని ఆరోపించారు. పంటల భీమా పథకాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు.తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నికోరుకుంటున్నారని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, ఆత్మస్థైర్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, బొల్లం మల్లయ్య, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ఏనుగు రాకేష్ రెడ్డి,మరియు రాష్ట్ర, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

## జెర్రిపోతుల ధనంజయ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు

చండూరు, ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ):

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం చండూరు మండల కేంద్రంలోహమాలీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మంది హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి,హమలీలను మోసం చేసిందని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ,ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు భద్రత సౌకర్యాలు కల్పించాలని,కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, పని కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు. కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. బ్రిటిష్ కాలం నాటి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్పు



చేయడం దుర్మార్గమన్నారు.పని ప్రదేశాలలో కార్మికులకు మంచినీరు,టెంటులను,ఏర్పాటు చెయలని, ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు కూలీ రేట్లను పెంచాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు విధివిధానాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మే 1న కార్మిక దినోత్సవం ను ఘనంగా నిర్వహించాలని, కార్మికులు తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాయం కృష్ణయ్య, గోల్గూరి నాగరాజు, వెంకన్న, సాయి,ఆకాష్, అంజి, శివ, నగేష్, బిక్షం, పిట్టల అంజి, లింగస్వామి, గాలెంక రామ్మూర్తి, కావలి వెంకన్న, నరసింహ, పిట్టల అంజి, బిక్షం,గాలెంక నరేష్, పాశం శేఖర్, జగన్ తదితరులు పాల్గోన్నరు.

# చలివేంద్రానికి ఎస్పీఆర్ పాఠశాల వంద కేజీల పెరుగు పంపిణీ

కొండమల్లేపల్లి ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):

కొండమల్లేపల్లిలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి ఆదివారం కొండమల్లేపల్లి ఎస్పీఆర్ పాఠశాల శ్రీ వెంకటేశ్వర కళాశాల నిర్వాహకులు వంద కేజీల పెరుగు అందించారు ఈ సందర్భంగా చలివేంద్రంలో సుమారు రెండువేల మందికి పైగా పాదాచారులు ప్రజలకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మజ్జిగ పంపిణీ చేశారు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఎస్పిఆర్ పాఠశాల నిర్వాహకులను ఘనంగా సన్మానించి అభినందించారు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఉండడంతో సహృదయులైన దాతలు ముందుకు వచ్చి సహకరించాలని చలివేంద్ర నిర్వాహకులు కోరారు ఈ కార్యక్రమంలో వెంకన్న సునీత రెడ్డి విప్లవ రెడ్డి వెంకట్ రెడ్డి నరేష్ కెఎంపీ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము కూన భానుచందర్ తదితరులు పాల్గొన్నారు




# మసిగుండ్లపల్లిలో భ్రమరాంబికాదేవి పంచలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో

## పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి





జడ్చర్ల ప్రతినిధి ఏప్రిల్ 19, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మసిగుండ్లపల్లి లో భ్రమరాంబికాదేవి పంచలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.గ్రామ అభివృద్ధికి పలు పనులకు శంకుస్థాపన.మిడ్జిల్ మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా దేవి కాశి పంచలింగేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం గ్రామ ప్రజలతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.బ్రహ్మోత్సవాలు భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఉత్సవాలు గ్రామీణ సంస్కృతిని పరిరక్షిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పీకర్ డిలైట్ ఇన్స్టిట్యూషన్ అఫ్ కంప్యూటర్స్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన

## డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూరు, ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ):

నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల తేరట్ పల్లి గ్రామానికి చెందిన బొట్ట గిరి సన్ ఆఫ్ లాల్లయ్య ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర్లోని బస్టాండ్ ఆపోజిట్ స్పీకర్ డిలైట్ ఇన్స్టిట్యూషన్ అఫ్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గాంధీజీ విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా విచ్చేసి స్పీకర్ డిలైట్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాంపల్లి గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, నాంపల్లి వార్డ్ మెంబెర్ కర్న యాదయ్య, మహమ్మద్ షర్ఫువుద్దీన్, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, మహమ్మద్ అజీజ్, కాంట్రాక్టర్ రఫునియా, నారపాక నవీన్, పులిజాల కిషోర్, గ్రామ పెద్దలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల గడ్డ నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం కానున్నది

## చండూరు మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ యువజన నాయకుడు: కర్నాటి గణేష్ గౌడ్

చండూరు, ఫిబ్రవరి 19( ప్రజా ప్రతిభ):

రెండున్నరేండ్లుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తేందుకు, ఈ నెల 20న జగిత్యాల వేదికగా మరో పోరుకు శ్రీకారం చుట్టనున్నది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డితో పాటు వేలాది మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో పాటు,కేసీఆర్ రావాలి.. రేవంత్ పోవాలి' అనే నినాదంతో జగిత్యాల జైత్రయాత్ర విజయవంతం చేయాలని కర్నాటి గణేష్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు



# వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### మహాద్భుతంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ)








మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణలతో కలిసి దర్శించుకున్నారు.మంత్రులు, ఎమ్మెల్యేలు మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మేడారం హరిత హోటల్‌లో లిమంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలని, సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు.గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని, గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు.అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...... మీడియాతో మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు.స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని స్పష్టం చేశారు.భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు.అనంతరం మండలం లోని నార్లపూర్ గ్రామంలో ఆవుల లక్ష్మి - రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏ పి ఓ వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, మేడారం సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు.

- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి.

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

- రోడ్డు భద్రత అందరి బాధ్యత.

- మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు.

- అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ )

నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు."అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై, అవగాహన కల్పించేల చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారులు తూచా తప్పకుండా పాటించాలని,



సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు.వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాసి డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సమాచార పూర్తిగా విశేషించి హెడ్డింగ్ తో పంపించగలరు



# సీఐటీయూ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి



పెన్ పహాడ్, ఏప్రిల్ 19(ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్యమయ కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మాట్లాడుతూ ఈ నెల 22న సిఐటియు ఆధ్వర్యంలో సూర్యాపేట సిఐటియు కార్యాలయంలో జరిగే జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి మండలంలోని అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశ, హమాలి, గ్రామపంచాయతీ కార్మికుల తో పాటు వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సమన్వయ కమిటీ గ్రామ నూతన కన్వీనర్ గా గంగారపు వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారపు వెంకన్న, నారాయణ ప్రమీల, గొబ్బి శ్రీకాంత్, ఆదిమల్ల రాములమ్మ, మంజుల, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న




పెన్ పహాడ్, ఏప్రిల్ 19(ప్రజా ప్రతిభ):

బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నాగులపాటి అన్నారం బెతేల్ చర్చిలో ఎయిడ్ సంస్థ ,అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 పై పాస్టర్లకు , అవగాహన కల్పించి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలిద్దాం బాలికల విద్యను ప్రోత్సహిద్దామని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, మగవారికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు జరిపినా, ప్రోత్సహించినా వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బిడ్డలు విమలమ్మ, శిల్ప, ప్రమీల, లక్ష్మమ్మ, సుధా, సామెల్, విజయమ్మ, సుజాత, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కాలబైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### నేడు యంత్ర ప్రతిష్ట, అన్న ప్రసాద వితరణ




పెన్ పహాడ్, ఏప్రిల్ 19(ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ అర్చకులు ఇరువంటి మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వారి తృతీయ కుమారుడు ఇరువంటి విజయకృష్ణ శర్మ ఇందిర దంపతులు విగ్రహ దాతలుగా నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రతిష్టా కార్యక్రమం శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజైన ఆదివారం స్వామివారి ప్రతిష్ట మూర్తిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు, అనంతరం అభిషేకం, హోమం, ధాన్యాదివాసం, ఫలాదివాసం, పుష్పాదివాసం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉదయం ఆవాహిత సర్వ దేవత పూజ, యంత్ర ప్రతిష్ట, హోమం, పూర్ణాహుతి, బలిహరణ, కుంభం, నేత్రవిలీనం, స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ర

# సీఎం సభను విజయవంతం చేయాలి సర్పంచ్ రమేష్

జయశంకర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ న్యూస్:



కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన గణపురం మండల పరిధిలోని అప్పయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్ మాట్లాడుతూ, కాటా రం మండలంలో నేడు జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామంలోని కార్యకర్తలు నాయకులు సభకు 150 మంది హాజరు కావాల్సిందిగా ప్రజలను నాయకులను కోరారు.

# మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వైద్య సేవలు

**శివ్వంపేట సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్**



**శివ్వంపేట, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ ) :**

శివ్వంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద నేడు అనగా సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును.ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు,గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల,గుండె సంబంధిత వ్యాధులు,నరాల సంబంధిత వ్యాధులు,మూత్రపిండాల సమస్యలు,ఏమైనా యాక్సిడెంట్లో వేసిన రాడ్లు మరియు అన్ని రకాల ఆపరేషన్స్ చేయబడును.అన్ని రకాల సమస్యలకు చూడబడును.మందులు ఉచితంగా పంపిణీ చేయబడును.ఆరోగ్యశ్రీలో వచ్చే వ్యాధులకు హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స అందించబడును. ఈ అవకాశాన్ని శివ్వంపేట కేంద్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా మనవి. వచ్చేటప్పుడు ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్ తీసుకురాగలరు.


# శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**శివ్వంపేట, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ ):**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలో గల దొంతి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కాంతం విజయ,దంపతుల కుమారుని పిల్లల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ రాజా రమణా గౌడ్, తాజా మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, చెంది సర్పంచ్ ప్రవీణ్ గౌడ్,మండల ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి,నీరుడు బాబు, మహేందర్ రెడ్డి,పిట్ల సుధాకర్, మండల నాయకులు పిల్లలను ఆశీర్వదించారు.

# శ్రీ గురు పీఠంలో అక్షయ తృతీయ ప్రత్యేక పూజలు



**శివ్వంపేట, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ ) :**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోగల గూడూరు గ్రామంలో అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ గురు పీఠంలో త్రిమూర్తి స్వరూపమైన దత్తాత్రేయ మహాస్వామి దర్శనం ఎంతో శ్రేయోదాయకం ట్రస్టు చైర్మన్ జిన్నారం పెదగోని శివకుమార్ గౌడ్, తెలిపారు. అక్షయ తృతీయ రోజున శ్రీకృష్ణుని ప్రాణ స్నేహితుడైన సుదాముడు భిక్ష చేసి సేకరించిన కొన్ని అటుకులను శ్రీ కృష్ణ పరమాత్మకు భక్తితో సమర్పించగా ఆనంద పారవశ్యంతో స్వీకరించిన శ్రీకృష్ణ పరమాత్మ సుధామునకు ఒక బంగారు పట్టణాన్ని బహుకరించారు అని, దత్త సంప్రదాయములో భిక్షకు, దక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది అన్నారు. గురురూపంలో గల దత్తాత్రేయ మహాస్వామికి అక్షయ తృతీయ రోజు దక్షిణ చెల్లిస్తే వంద రెట్లు తిరిగి వస్తుందని శాస్త్ర ప్రమాణం అని, భక్త మహాశయులందరూ విషయాన్ని గమనించి పరమపవిత్రమైన అక్షయ తృతీయ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, పంచవటి, శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయాలను దర్శించి తమకు తోచిన విధంగా. పూలు, పండ్లు, దక్షిణలు సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను

# దర్శించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు









**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ)**

ములుగు జిల్లా ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో ప్రసిద్ధి చెందిన శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆదివారం దర్శించుకున్నారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి మేడారం చేరుకుని సమ్మక్క--సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నార్లపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన మంత్రులు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19, ( ప్రజా ప్రతిభ)**

పేదలకు గృహ వసతి కల్పనలో ప్రభుత్వం కట్టుబాటు పేద ప్రజలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామంలో ఆవుల లక్ష్మి -- రాజు దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా గృహాన్ని పరిశీలించిన మంత్రులు, లబ్ధిదారుల కుటుంబంతో మాట్లాడి వారి సంక్షేమాన్ని తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు సామాజిక భద్రతకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు. ఇళ్లులేని ప్రతి కుటుంబానికి దశలవారీగా గృహాలు మంజూరు చేసి, వారి జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు గృహ వసతి కల్పించడం ద్వారా వారి జీవన స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా సొంత ఇల్లు ఎంతో ముఖ్యమని, ఇందిరమ్మ గృహ పథకం ద్వారా ఆ కల సాకారం అవుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని, గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతిపై వివరాలు అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలతో నాణ్యమైన గృహాలను నిర్మించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో పెద్దమ్మ తల్లి

# ఆలయంలో తొలి ఘట్టం హోమం

**- సాయంత్రం లక్ష్మీ పూజ ప్రారంభం**

**ములుగు జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ )**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో తొలి ఘట్టం హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భక్తుల సమక్షంలో వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య హోమం నిర్వహించగా, ప్రాంతమంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయింది.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు ప్రత్యేకంగా అలంకరించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. హోమం కార్యక్రమం ద్వారా గ్రామానికి శాంతి, సౌభాగ్యం, సిరిసంపదలు కలగాలని పూజారులు ప్రార్థనలు చేశారు.కార్యక్రమం అనంతరం సాయంత్రం లక్ష్మీ పూజ ప్రారంభం కానుంది. ఈ పూజలో పాల్గొనే భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు ఏర్పాట్లు చేశారు. లక్ష్మీ పూజ ద్వారా ఐశ్వర్యం, ఆనందం, శ్రేయస్సు కలగాలని విశ్వాసంతో భక్తులు విశేషంగా పాల్గొననున్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించబడుతున్నాయి. భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# నీటి సమస్యను తీర్చిన సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ పాలకవర్గం

**శివ్వంపేట, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ ) :**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలో గల పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ బుర్ర మురళి గౌడ్, గ్రామ పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు 7వ వార్డులో నీటి సమస్య దృశ్య బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బొమ్మిడాల శంకర్ , పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పెద్దపులి ఆంజనేయులు , ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గుర్రాల బాలేష్ , సీనియర్ నాయకులు పిల్లి వెంకటయ్య , గొల్ల ఐలయ్య, వార్డు సభ్యులు గొల్ల బిక్షపతి, పిల్లి మధు, తలారి హనుమంత, మాజీ వార్డు సభ్యులు కరుణాకర్ రెడ్డి , ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గులయ్య, రవి, ఆలయ కమిటీ కోశాధికారి కమ్మరి మధు, సభ్యులు పెద్దపులి కృష్ణ , యువ నాయకులు పెద్దపులి సతీష్ , దినేష్ రెడ్డి, శివశంకర్ , తలారి అశోక్, పిల్లి రవి కళ్యాణ్ , పెద్దపులి నరేష్, పెద్దపులి లక్ష్మణ్ , మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు ఉన్నారు.



# జిల్లాలో 7 రోజుల సంక్షేమ వారాన్ని అమలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**వసతి గృహాల్లో రోజువారి కార్యక్రమాల పటిష్ట ప్రణాళిక.**


**ఈ నెల20వ తేదీ నుండి 26వ తేదీ వరకు**

**వారం రోజులపాటు నిర్వహణ.**

**ఇందిరమ్మ గృహప్రవేశాలు , సమ్మర్ యాక్షన్ ప్లాన్.**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారం.**

**మెదక్ జిల్లా కలెక్టర్. ప్రతిమా సింగ్.**






మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 19(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారుఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మెట్ ద్వారా ఏడు రోజుల సంక్షేమ వారానికి సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీవోలు , వివిధ సంక్షేమ శాఖ అధికారులు, ఆర్ సి ఓ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ఏడు రోజుల సంక్షేమ వారాన్ని పటిష్ట కార్యచరణ ద్వారా నిర్వహించాలనిఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. రోజువారి షెడ్యూల్ కార్యక్రమాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు చెప్పారు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు , విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ జడ్పి సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవోలుఅన్ని సంక్షేమ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మాలల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరిత వైఖరి మార్చుకోవాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక వర్గం పట్ల అత్యంత ప్రేమ చూయించడం రాజ్యాంగ విరుద్ధం.**

**మాలలకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న గుంటనక్కల భరతం పడతాం.**

**మాలల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ సమావేశం.**

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 19(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా లోని టి ఎన్ జి ఓ భవనంలో ఆదివారం నాడు మాలల ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాలల సంఘాల రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక శాఖ ద్వారా సమగ్ర ఇంటింటి సర్వే చేసి విడుదల చేసిన సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కుల సర్వే తప్పుల తడకగా ఉందని ఈ తప్పుల తడక జనాభాను ఆధారంగా చేసుకొని ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోవద్దని ఎందుకంటే భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 246 ఉల్లంఘిస్తూ, కేంద్ర గణాంకాల చట్టం- 1948కి వ్యతిరేకంగా ఎలాంటి చట్టబద్ధత లేని ఈ కుల జనాభా సర్వే డాటా లో మాల,మాల అనుబంద కులాల జనాభాను ఉద్దేశపూర్వకంగా కుట్రలు, కుతంత్రాలతో మాల మాల కుల అనుబంధ కులాలను జనాభా ప్రాతిపదికన అత్యంత కుట్రపూరితంగా అమాంతం గణంకాలు తగ్గించి చూపెట్టారు.ఎస్సీ ఉప వర్గీకరణకై ఏకసభ్య కమిషన్ షమీమ్ అత్తర్ రిపోర్టులో అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కలు అంటూ మాలల జనాభా 15 లక్షల 27 వేల 143 గా చూపారు. ఇప్పుడు 2026 లో రాష్ట్ర ప్రభుత్వ ఇంటింటి కుల సర్వే పేరుతో ఏకంగా 55,889 మందిని తగ్గించి 14 లక్షల 77,254గా చూపారు అంతేకాక మాల అనుబంధ కులం అయినా మన్నే కులం షమీమ్ అక్తర్ రిపోర్టులో 29,656 జనాభా చూపి ఇప్పుడు ఏకంగా 17,793 తగ్గించి కేవలం 11,863 గా చూపారు. ఇది ఏ విధంగా సాధ్యమవుతుంది ఇది కచ్చితంగా కుట్రనే.ఊరికి పది కుటుంబాలు ఉండని రెడ్ల కుటుంబాలు ఉంటాయి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల సర్వే పేరుతో రెడ్ల కుటుంబాలు 5,85, 525 పేర్కొనగా వారి జనాభా 17,06,867 చూపారు. అదేవిధంగా మాదిగల కుటుంబాలు 11 లక్షల 36వేల 320 చూపి, వారి జనాభా 36 లక్షల 54, 477 గా చూపారు. ఇదే మాదిగల జనాభా 2011 జనాభా షమీమ్ అత్తర్ రిపోర్టులో 32 లక్షల 33,642గా చూపారు అంటే 15 సంవత్సరాలలో మాదిగలు అమాంతం 4 లక్షల 20,835 పెరుగారు. ఈ లెక్కన రాష్ట్రంలో పరిపాలన ఉన్న రెడ్డి కులస్తుల జనాభా వారికి అనుకూలంగా వ్యవహరించే మాదిగ కులాల జనాభా అమాంతం పెరిగి మిగతా కులాల జనాభా ఏ విధంగా తగ్గుతుందో సమాధానం చెప్పాలి.ఇవన్నీ సూక్ష్మంగా సమీక్షిస్తే తెలంగాణ రాష్ట్రంలో మాల కులానికి వ్యతిరేకంగా ఏదో శక్తి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ మాదిగ మాట్లాడిన తీరు మా సమీక్షలకు ఊతమిస్తున్నాయి ఆయన వెనుక గుంతలు తవ్వుతున్నారని గుంట నక్కలు, నల్లి కుంట్లోల్ల భరతం మీరు పట్టాలని, రేవంత్ రెడ్డి మాలలపై కుట్రపూరితంగా కక్షగట్టి మరి మాదిగల తో తిట్టించేందుకే ఆ సంఘం పెట్టించారని రాష్ట్రంలో పెద్ద చర్చ జరుగుతుంది. ఇలాంటి కుట్రలను ఆపకుంటే రాబోయే రోజుల్లో బాబాసాహెబ్ అసలైన వారసులైన తెలంగాణ మాలలు మా మాల కులానికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న నల్లికుంట్లోల్ల గుంట నక్కల భరతం పడతామని మాల సంక్షేమ సంఘంహెచ్చరిస్తుంది.ఈ కార్యక్రమంలో జెల్లా సుధాకర్, మనోహర్, ఆకుల పెంటయ్య, బొమ్మల మైసయ్య, మాసాయిపేట మల్లేశం, దుబాసి సంజీవ్, హనుమకొండ దేవయ్య,గజ్జల రవికుమార్ , కొల్చారం యాదగిరి,మాల తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు కార్మిక శాఖ లేబర్ కార్డు, ఈశ్రమ కార్డు లబ్ది పొందాలి

**తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డీ**

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 19,(ప్రజా ప్రతిభ)

కార్మికులు కార్మిక శాఖ లేబర్ కార్డు, ఈశ్రమ కార్డు లబ్ది పొందాలని తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి అన్నారు.ఆదివారం ఏఐటియుసి మరియు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో సిపిఐ ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో లేబర్ కార్డులు మరియు ఈశ్రమ కార్డులకు దరఖాస్తులు చేశారు.ఈ కార్యక్రమం ఎఐటియుసీ రాజేంద్రనగర్ మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా అధ్యక్షతన ఎఆర్ దేవరాజ్ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూలి భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డులు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు. గతంలో ఈకార్డల కోసం దరఖాస్తు చేయించుకున్న వారికి లేబర్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.ఆనంద్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయం కార్యదర్శి జి. సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జే.సదానంద గౌడ్, మధు భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ డబ్ల్యూ మండల ఉపాధ్యక్షురాలు కుక్కునూరు వాణి,ఎఐటియుసీ మండల అధ్యక్షులు ఎండి సలీం భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వం

**ముఖ్యఅతిథి ,మేడ్చల్ మల్కాజిగిరి**

**జిల్లా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 19 (ప్రజాప్రతిభ)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్,శామీర్పేట్ 300వ డివిజన్ సింగాయిపల్లిలో ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిడి జైపాల్ రెడ్డి హాజరై ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులు సమీనా బేగం,షేక్ ఇమ్రాన్ దంపతులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను. ప్రారంభించిన. ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇలాంటి సంక్షేమ పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.ప్రభుత్వం అందించే సహాయాన్ని లబ్ధిదారులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమం అనంతరం అతిథులను సన్మానించారు.ఇళ్లు పూర్తవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, సహకరించిన నాయకులు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పారనంది బాల్ రాజు,మహమ్మద్ జాఫర్,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,పిన్నింటి ధర్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు మిర్యాలకర్ సాయి కుమార్,నక్క మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లన్న స్వామి కళ్యాణోత్సవం

**ముఖ్య అతిథులు,మేడ్చల్ మల్కాజిగిరి**

**జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జయపాల్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్**



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశ్వాపూర్ 10 వ వార్డు కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి నివాసంలో మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వేంకటేశ్ ,మాజీ వైస్ యంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి ,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,జెర్రీపోతుల నర్సింహులు ,శ్రావణ కూమార్ , మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,తదితరులు హాజరై మల్లన్న స్వామి వారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

# శంకర్పల్లిలో హలో కిడ్స్ ప్లే స్కూల్ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

శంకర్పల్లి ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ/సురేష్



శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల బివిఆర్ గార్డెన్ రోడ్డు పక్కన హలో కిడ్స్ ప్లే స్కూల్ ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ శిరీష (చైల్డ్ సైకాలజిస్ట్) మాట్లాడుతూ ఈ పాఠశాలలో బడ్డింగ్ మైండ్స్ చైల్డ్ డెవలప్ మెంట్ సెంటర్ (ఓటి, బిటి, స్పీచ్ థెరపీ) వంటివి ఉంటాయని తెలిపారు. పాఠశాలలో ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్ కెజి, యూకేజీ, డే కేర్ క్లాసులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, వివరాలకు (7386295825, 8143364640) ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. స్కూల్ యాజమాన్యం మున్సిపల్ చైర్మన్, స్థానిక నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, కౌన్సిలర్లు అశోక్, గణేష్ తదితరులు ఉన్నారు.

# శంకర్‌పల్లిలో బగారా బువ్వ కోడి కూర హోటల్‌ను ప్రారంభించిన

## ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంఎల్‌ఏ కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, భీమ్ భరత్






శంకర్‌పల్లి: ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బిడిఎల్ క్రాస్ రోడ్డులో ఆదివారం బగారా బువ్వ – కోడి కూర హోటల్ ను శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాటిలైట్ టౌన్ లకు మౌలిక సదుపాయాల కల్పనతో శంకర్‌పల్లి లాంటి పట్టణాలు నగరాలతో పోటీ పడుతున్నాయి. హోటల్ కు వచ్చే కస్టమర్లకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హోటల్ యజమానులు వంశీనాథ్ రెడ్డి, ముఖేశ్వర్ రెడ్డి, వినీత్ రెడ్డి, కార్తీక్ రెడ్డి లను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. హోటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గుడి మల్కాపుర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధర్మన్నగారి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఉన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

శామీర్ పేట: స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం ఆదివారం అందించారు. మండల కేంద్రం శామీర్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 – 2000 సంవత్సరంలో విద్యను అభ్యసించిన బొమ్మరాసిపేట గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు ఆదివారం మృతి చెందిన రమేష్ ఇంటికి వెళ్లి మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ. 60 వేల ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# "పోచమ్మ"ఆలయ కమిటీ చైర్మన్‌గా గడ్డ పుణ్యవతి ఎన్నిక



పటాన్చెరు, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):



ముత్తంగి వార్డులోని పాత ఎస్బిఐ బ్యాంక్ ప్రక్కనగల పోచమ్మ దేవాలయ అభివృద్ధితో పాటు భక్తులకు సరైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పోచమ్మ దేవాలయానికి నూతన చైర్మన్ గా ఎన్నుకోబడ్డ బీజేప సీనియర్ నాయకురాలు గడ్డ పుణ్యవతి అన్నారు. శనివారం ముత్తంగి వార్డులోనీ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా గడ్డ పుణ్యవతి, ఉపాధ్యక్షులు గా కంచర్ల శ్రీనివాస్, డప్పు నరేష్, ప్రధాన కార్యదర్శి గా కన్నుల రవి, ఆలయ కమిటీ లో శ్రీనివాస్, డప్పు నరేష్, రాదన్నోల్ల రాజు, కే. వెంకటయ్య లతోపాటు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నుకోబడ్డ గడ్డ పుణ్యవతి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి ఉపద్రవాలు రాకుండా గ్రామ దేవతలు కాపాడుతారని ఈ సందర్భంగా గడ్డ పుణ్యవతి పేర్కొన్నారు. పోచమ్మ దేవాలయ అభివృద్ధితో పాటు దేవాలయంలో నిత్య పూజలు జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అనంతరం ముత్తంగి వార్డు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు కమిటీలో ఎన్నికైన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డ యాదయ్య, డప్పు నర్సింలు, పి. వెంకటేష్, బీ. రవి తదితర పెద్దలు పాల్గొన్నారు.

# డాక్టర్ సల్ల సౌజన్యను అభినందించిన పీజెటీఎయు బీసీ విద్యార్థులు

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 19,(ప్రజా ప్రతిభ)



చట్ట సభల్లో బీసీ మహిళలలకు రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వేదికగా పోరాటం చేసి తిరిగి తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సల్లా సౌజన్యకు ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ విద్యార్థుల బృందం స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.బీసీ మహిళల రాజకీయ హక్కులు, సముచిత ప్రతినిధిత్వం కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ వ్యవసాయ విద్యార్థులు, యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపావత్ హరి ప్రసాద్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ, ఏఐపీసీ అగ్రి ప్రొఫెషనల్స్ మాజీ డిప్యూటీ హెడ్ యంగలి గోపి గౌడ్, యూనివర్సిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, బీసీ విద్యార్థి నాయకులు పవన్, కిషోర్, సన్నిత్, మోహన్, గణేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కర్రోళ్ల అన్నమ్మకు దళిత రత్న అవార్డు ప్రధానం

చేర్యాల ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ




భారత రాజ్యాంగం నిర్మాణ కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని అంబేద్కర్ కళ భవనంలో బాబు జగ్జీవన్ రావ్, బిఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కో చైర్మన్ సుదర్శన్ బాబు, దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్, చేతుల దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగింది. సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటు, దళిత జర్నలిస్టుల పోరంలో దళిత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ముందుకు వెళ్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని కర్రోళ్ల అన్నమ్మ తెలిపారు. ఈ అవార్డు ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ అవార్డుకు కృషి చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ఉత్సవాల కమిటీ సభ్యులకు, దళిత జర్నలిస్టుల పోరం కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతిభా ప్రవేశ పరీక్షలు విజయవంతం

## ఐదు కేంద్రాల్లో ప్రతిభా ప్రవేశ పరీక్షలు నిర్వహణ

## పరీక్షా కేంద్రాలపై ఆర్‌సీఓ అరుణకుమారి తనిఖీ

భద్రాచలం, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ ):



తెలంగాణ గిరిజన గురుకుల సి ఓ ఈ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రతిభా ప్రవేశ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని గురుకుల ఆర్‌సీఓ మరియు పరీక్షల పరిశీలకురాలు అరుణకుమారి తెలిపారు.ఆదివారం భద్రాచలంలోని సి ఓ ఈ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాత ఖమ్మం జిల్లా పరిధిలో మొత్తం ఐదు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఖమ్మంలోని ప్రతిభ పాఠశాల, దమ్మపేటలో గిరిజన గురుకుల ప్రతిభ కళాశాల, సుదిమల్లలో గిరిజన గురుకుల బాలికల కళాశాల, భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాల మరియు బాలికల పాఠశాలలో పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు.మొత్తం 1692 మంది విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా, 1468 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. 254 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. ఎంపీసీ విభాగంలో బాలురు 773 మందిలో 672 మంది, బాలికలు 406 మందిలో 363 మంది హాజరయ్యారని, అలాగే బైపీసీ విభాగంలో బాలురు 332 మందిలో 276 మంది, బాలికలు 587 మందిలో 520 మంది హాజరయ్యారని వెల్లడించారు. మొత్తంగా 88.59 శాతం హాజరు నమోదైనట్లు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించామని అరుణకుమారి తెలిపారు.

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

# జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

భద్రాచలం, ఏప్రిల్ 19 ( ప్రజా ప్రతిభ):

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన కన్వీనర్లు, కో–కన్వీనర్లు, మండల స్థాయి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు పువ్వాడ అజయ్ కుమార్ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పువ్వాడ అజయ్ కుమార్ గారు ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసిన నాయకుడని, ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో ప్రజాసేవ మరింత విస్తరించాలని



ఆకాంక్షించారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, కార్యకర్తలు నినాదాలతో సందడి చేశారు. చివరగా అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ముగించారు.

## తెలంగాణ జాగృతి పార్టీ

# ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

## రాష్ట్ర కార్యదర్శి బానోత్ పవన్ నాయక్

భద్రాచలం ఏప్రిల్ 19 ప్రజాప్రతిభ



ఏప్రిల్ 25 న తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బానోత్ పవన్ నాయక్, జిల్లా అధ్యక్షులు డి వీరన్న తెలంగాణా ఉద్యమకారుడు తిప్పన సిద్దులు పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలంలోని హరిత హోటల్ లో పార్టీ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అమరుల ఆశయ సాధన కోసం, సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం అనే నినాదంతో ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొని పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, జిల్లా నాయకులు వాంకుడోత్ రవి, భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి భీం రావ్ రాంజీ, విద్యార్థి నాయకులు పృథ్వీ రాజ్, సంపత్, సత్య వినయ్, ప్రవళిక, లలిత, తదితరులు పాల్గొన్నారు...

# జడ్పీటీసీ రేసులో అడపా అనిల్ చౌదరి

## ఎమ్మెల్యే రాగమయికి అత్యంత సన్నిహితుడు.

## దయానంద్ కి ముఖ్య అనుచరుడిగా.

తల్లాడ, ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ ):

మండల పరిధిలోని నూతనకల్ లో జన్మించి చిన్న వయస్సు నుండే ప్రజలకు సేవ చేయాలని తపన ఎంతో ఉండేది,సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయికి అత్యంత సన్నిహితుడు, దయానంద్ కు ముఖ్య అనుచరుడి గా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గురువుకు తగ్గ శిష్యుడుగా ప్రజల్లో మమేకమై అందరిలో ఒకడిగా ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమై అందరి మన్ననలు పొందుతు బ్లడ్ డొనేషన్ క్యాంపులు,ఉచిత వైద్య శిబిరాలు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు.మట్టా ఆశా హెల్పింగ్ హ్యాండ్స్ పేరిట ఎంతో మందికి సహాయం చేస్తూ,తన బిజినెస్ చూసుకుంటూ మండల స్థాయి నుండి జిల్లా యువజన నాయకుల వరకు ఎదిగి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్న అతని నీ ప్రజలు జడ్పీటీసీ గా చూడాలని తల్లాడ మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఈ తల్లి పోరాటానికి సలాం చేయాల్సిందే

తల్లాడ,ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ )::



కన్నబిడ్డ ఆకలి తీర్చడం కోసం ఒక తల్లి ఎంతటి కష్టాన్నైనా ఓర్చుకుంటుంది. ఆమె ప్రేమ ముందు ఆకాశం అంతటి ఆపదైనా తలవంచాల్సిందే. సామాన్యంగా పురుషులు చేసే రిక్షా కార్మికుడి వృత్తిని, ఒక మహిళ తన చంటిబిడ్డను ఛాతీకి కట్టుకుని నిర్వహిస్తున్న తీరు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో అందరినీ కన్నీటి పర్యంతం చేస్తోంది. పేదరికం వెక్కిరిస్తున్నా, ఎండ నిప్పులు కురిపిస్తున్నా వెరవకుండా సాగుతున్న ఆమె ప్రయాణం ఆత్మవిశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం.కన్నీటి ధారల మధ్య కర్తవ్య నిర్వహణఒకవైపు పసికందును ఇంట్లో వదిలి రాలేని పరిస్థితి, మరోవైపు రెక్కాడితే కానీ డొక్కాడని దారిద్ర్యం. ఈ రెండింటి మధ్య నలిగిపోకుండా, ఆ తల్లి తన బిడ్డనే తన బలంగా మార్చుకుంది. బిడ్డను తన గుండెలకు హత్తుకుని, రిక్షా తొక్కుతూ కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తోంది. ఆ పసివాడి చిరునవ్వే ఆమెకు కొండంత శక్తినిస్తోంది. ఆకలి కేకల కంటే శ్రమ ద్వారా వచ్చే చెమట చుక్కలే మిన్న అని ఆమె నిరూపిస్తోంది.నిశ్శబ్ద పోరాటం – నిరుపమాన త్యాగంమనం నిత్యం రోడ్లపై ఎంతోమందిని చూస్తుంటాం. కానీ, ఈ తల్లి పడుతున్న కష్టం వెనుక ఒక గొప్ప పాఠం ఉంది. సమాజంలో మహిళలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే, కుటుంబ బాధ్యతలను ఎలా భుజాన వేసుకుంటారో ఈ దృశ్యం స్పష్టం చేస్తోంది. ఆమె ఏ గుర్తింపు కోరుకోవడం లేదు, ఏ ప్రశంసల కోసం ఆరాటపడటం లేదు. కేవలం తన బిడ్డ భవిష్యత్తు కోసం నిశ్శబ్దంగా పోరాడుతోంది.మహిళా శక్తికి అసలైన సాక్ష్యంతల్లి ప్రేమకు సాటి ఏదీ లేదు" అనే మాటను ఈమె నిజం చేసి చూపిస్తోంది. కష్టాల కడలిని ఈదుతూ, తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ జీవనోపాధి పొందుతున్న ఈ వీరనారి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఇలాంటి తల్లుల పట్టుదలకు, అంకితభావానికి సమాజం మొత్తం సెల్యూట్ చేయక తప్పదు. నిజమైన వీరులు సరిహద్దుల్లోనే కాదు, ఇలాంటి సామాన్య మహిళల రూపంలో మన మధ్యే ఉంటారని ఈ చిత్రం సాక్ష్యం చెబుతోంది.




# సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం

## జాగృతి ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని పిలుపు

## రాష్ట్ర కార్యదర్శి బానోత్ పవన్ నాయక్

మణుగూరు ఏప్రిల్ 19 ప్రజాప్రతిభ

తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సభ ఏప్రిల్ 25న జరుగనుందని, సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బానోత్ పవన్ నాయక్, జిల్లా అధ్యక్షులు డి.వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మణుగూరు మండల పీవీ కాలనీలో పార్టీ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.అమరుల ఆశయ సాధన కోసం, సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం అనే నినాదంతో ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీలత ,సెంట్రల్ కమిటీ మెంబర్ సంజయ్ కుమార్.థామస్ ఎల్లయ్య ,జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్, జిల్లా నాయకులు వాంకుడోత్ రవి, శివకృష్ణ,కార్తీక్, జీవన్ ,ముబీన్, సాయి, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు...



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములకలపల్లి

## - 2006-07 టెన్త్ బ్యాచ్

## - అధ్యాపకులకు ఘనంగా సత్కారం







ములకలపల్లి , ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠవాల ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగింది. పూర్వ విద్యార్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 50మంది పూర్వ విద్యార్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గతంలో సేవలందించిన ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు బొంతు శ్రీనివాస్, కోటమ్మ, భాస్కరా చారి, హేమలత, కవిత, జెరీనాభాను, సురేష్, నరసింహారావు, రాణి లను విద్యార్థిని విద్యార్థులు సన్మానించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ .... విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తుంచుకొని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. నాటి రోజులను గుర్తు చేసుకొని ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనే మాట మరోసారి నిరూపితమైందని కొనియాడారు. అధ్యాపకుల ప్రసంగాలతో భావోద్వేగంగా సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల సందడి, ఆనందంగా సాగింది. దశాబ్దాల తరువాత విద్యార్థులందరూ ఒకచోట కలిశారు. ఒకరి నొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. పాఠ శాలలో చదువుకుంటున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం కుటుంబ స్థితిగతులను తెలుసుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. నాటి విద్యార్థుల పూర్వసమ్మేళానానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మారింది. పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అందరూ గ్రూప్ ఫోటోలు దిగి కార్యక్రమాన్ని ముగించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్‌గా ఆడేపు కిషన్‌కు సన్మానం




చేర్యాల ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన ఆడెపు కిషన్ జనగాం డిపో ఆర్టీసీ డ్రైవర్ గా ఉద్యోగం నిర్వహిస్తూనాడు. గత 30సంవత్సరాల ఎలాంటిశ్రీ ప్రమాదం లేకుండా వీధి నిర్వహణ చేసిన సందర్భంగా, వరంగల్ బస్సు డిపో లో నిర్వహించిన కార్యక్రమం లో ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్ , శాలువా తో సత్కరించారు వరంగల్, హన్మకొండ కలెక్టరు అదేవిధంగా సిపి ప్రశంస పత్రం అందజేశారు

# సమ్మర్ స్పెషల్,తాటి ముంజలకు బలేగిరాకి

## శరీరానికి భలే చల్లగుండు

తల్లాడ, ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ )::



వేసవి తాపం పెరగడంతో తాటి ముంజులకు గిరాకీ పెరిగింది,దీంతో జిల్లాలో ఎక్కడ చూచిన తాటి ముంజలు విక్రయాలు విపరీతంగా పెరిగాయి. వైరా, కల్లూరు, తల్లాడ మండలాల్లో డజన్ 50 నుంచి 70 రూపాయలు వరకు పలుకుతుంది. నెమలి,తాళ్లూరు ప్రాంతాల నుండి తీసుకొచ్చి రహదారుల వెంబడి విక్రయిస్తున్నారు, శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే, ముంజల్లో ఎక్కువ పోషకాలు ఉండటం వల్ల ప్రజలు వీటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు ఎండలు తీవ్ర దృష్ట్యా ముంజలకు భారీ డిమాండ్ ఏర్పడింది.

# రైతు నేస్తం కార్యక్రమం

## - బి. అరుణ్ బాబు

## మండల వ్యవసాయ అధికారి

ములకలపల్లి , ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):



మండలంలోని రైతు సోదర సోదరీమణులకు సమాచారం. సోమవారం మధ్యానం 4.00 గంటలకు మన ములకలపల్లి మండలంలోని ములకలపల్లి, పూసుగూడెం, జగన్నాధపురం రైతు వేదికలో దృశ్య శ్రవణ మాధ్యమం ( వీడియో కాన్ఫరెన్స్) లో ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా రెండొవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించడానికి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, రైతులు మరియు పత్రిక మిత్రులు వచ్చి కార్యక్రమాన్ని వీక్షించి విజయవంతం చేయగలరు అని మండల వ్యవసాయ అధికారి బి అరుణ్ బాబు ప్రకటన ద్వారా తెలిపారు.

# నూతనంగా ఎంఎస్ బేక్ హౌస్ ప్రారంభం

## - నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - ఎస్.ఐ మధు ప్రసాద్ సూచన

ములకలపల్లి , ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ):



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎం.ఎస్ బేక్ హౌస్ -- బేకరీ స్వీట్స్' షాపును స్థానిక ఎస్.ఐ మధు ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ వ్యాపార రంగంలోకి రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని యాజమాన్యానికి సూచించారు. విశ్వసనీయమైన సేవలతో ఈ సంస్థ ప్రజల మనసు గెలుచుకోవాలని, ప్రాంతీయ వ్యాపార రంగానికి ఈ బేకరీ ఒక కొత్త ఊపును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, పెద్దలు శనగపాటి శీతారాములు, బండి కొమరయ్య, కొమ్ము నాగరాజు, పుష్పాల చంద్రావు, ముదిగొండ రాంబాబు, రఫీ, శనగపాటి రవి, సికిందర్, పువ్వాల శ్రీనివాస్, బండారి శివ, సాగర్, తిలక్, యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ యండి ఉస్మాన్ ఖాన్, బుజ్జి, సమి తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభమైన ఈ బేకరీలో లభించే వివిధ రకాల స్వీట్లు, బేకరీ ఉత్పత్తులు ములకలపల్లి ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 24 ఏళ్ల తర్వాత పిండిప్రోలు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సందడి సమ్మేళనం

తిరుమలాయపాలెం ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలు పొందారు పదవ తరగతి అనంతరం విడిపోయిన విద్యార్థులు 24 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు ఈ సమ్మేళనం ద్వారా ఒకరి వృత్తులు మరొకరు తెలుసుకుంటూ వారి బాగోగులు ఆరా తీసుకుంటూ ఎవరు ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకుంటూ సంతోషంగా గడిపారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహబంధాలను మరింత బలపరిచారు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని నిర్ణయించుకున్నారు అనంతరం భోజన ఏర్పాట్లు చేసి డాన్సులతో ఆహ్లాదకరంగా కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అక్కినపల్లి కిరణ్, పరికపల్లి నవీన్, దింతేగాని నాగరాజు, చామకూరి రవి, లింగయ్య, యాకోబ్, కళ్యాణ్ చక్రవర్తి, రేపాకుల రవి, శ్రీలత, వాణి, సుమలత, ఉమారాణి, రజిని తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బీరోలు పెద్ద చెరువు తూము ధ్వంసం

## హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం



జనగామ, ఏప్రిల్ 19

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో ఆదివారం హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలంలోని ఫతేషాపూర్, భానాజీపేట, లక్ష్మీతండా, రామచంద్రగూడెం, శ్రీమన్నారాయణపురం, రఘునాథపల్లి, కన్నాయపల్లి, గబ్బేట గ్రామాల నుంచి 300 మంది హిందూ బంధువులు హాజరయ్యారు. నిడిగొండలోని శ్రీలక్ష్మీ నృసింహ ఆలయం నుంచి ఉదయం 9 గంటలకు ఆంజనేయ విగ్రహంతో శోభాయాత్ర ప్రారంభమైంది. చిన్నారులు కోలాట పాటలతో అలరించారు. వేదికపై చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. సునీత రామ్మోహన్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు కుర్రా దుర్గారెడ్డి, స్థానిక సర్పంచ్ బొమ్మ వీరస్వామి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణకు హైందవ బంధువులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. హిందూ సాంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి నేర్పించాలని సూచించారు. హిందువులపై విదర్భీయుల దాడులు శోచనీయమని అన్నారు. మరో వక్త కుర్రా దుర్గా రెడ్డి మాట్లాడుతూ. దేశ రక్షణకు ఆర్ఎస్ఎస్ ఎంతగానో కృషిచేస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ రాజకీయాలకు సంబంధించి కాదని ధర్మ పరిరక్షణకు పాటుపడే సంఘం అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులు మిల్కూరి రేణుక, ప్రధాన కార్యదర్శి గైనీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎలపాటి రాంరెడ్డి, కోశాధికారి కాట మహేష్, సభ్యులు బొంగు శ్రీధర్, కొంగరీ నర్సింగరావు, పెసరు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### - భారీగా వృథా అయిన
## నీరు, ముగ్గురిపై అనుమానం



తిరుమలాయపాలెం ఏప్రిల్ 19 (ప్రజా ప్రతిభ)

మండల పరిధిలోని బీరోలు గ్రామ పెద్ద చెరువు తూము (ఓ.టి)ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు గతంలో కాంక్రీట్ బెడ్‌తో ఏర్పాటు చేసిన గేట్ లాక్ వ్యవస్థను జేసీబీతో పూర్తిగా పగులగొట్టి చెరువు నీటిలో పడేసి వెళ్లిపోయారు దీంతో తూము నుంచి భారీగా నీరు వృథాగా



బయటకు పోయింది సమాచారం అందుకున్న ఇరిగేషన్ ఈఈ, డీఈ బాణాల రమేశ్ రెడ్డి, ఎస్సై కూచిపూడి జగదీశ్ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు ఎస్సై కూచిపూడి జగదీశ్ సమీప రైతులతో మాట్లాడి విచారణ చేపట్టగా చెరువులో చేపలు పెట్టేందుకు నీళ్లు లేకుండా చేయాలనే ఉద్దేశంతో తూమును కావాలనే తెరిచినట్లు రైతులు తెలిపినట్టు సమాచారం ఈ మేరకు ముగ్గురు వ్యక్తులను అనుమానితులుగా పేర్కొంటూ ఆ శాఖ ఏఈ రామకృష్ణ ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు

### వైరా బస్టాండ్‌లో...యువకుల
## వీరంగం అడ్డువచ్చిన బస్టాండ్ సిబ్బంది పైన దాడి..

**మత్తులో ప్రయాణికులపై దాడి...**

**అడ్డు వచ్చిన వారిపై కూడా విచక్షణారహితంగా మాట్లాడుతూ గొడవ...**

**తరచుగా వైరాబస్టాండ్ గొడవలకు నిలయంగా మారుతుంది**

వైరా ఏప్రిల్ 19( ప్రజా ప్రతిభ)

వైరాలో ఆదివారం సాయంత్రం మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించారు బస్టాండ్ సిబ్బందిపై దాడి చేస్తే విచక్షణారహితంగా ప్రవర్తించారు ప్రయాణికులకు ఇబ్బంది గురి చేస్తూ గొడవ చేయడంతో స్థానిక పోలీసులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని చక్కదిద్దాం గత కొంతకాలంగా వైరా బస్టాండ్ ప్రాంతంలో గంజాయి కి అడ్డాగా మారటంతో యువకులు గంజాయి మత్తులు గొడవలు సృష్టించుకుంటూ గుంపులు గుంపులుగా చేరి ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటున్నారు ఇటువంటి వికృత శాస్త్రాలను ఖండించాలని బస్టాండ్ ను ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు

# కోటి 60 లక్షల రూపాయలు వ్యయంతో పంట పొలాలకు వెళ్లే సిమెంటు రోడ్డు

**రోడ్ నిర్మాణానికి గ్రహణం.**

**అటంకాలు తొలగించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని రైతుల వినతి.**

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 19 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా మండల కేంద్రమైన వెంకటాపురంలోని మంగపేట రోడ్, హనుమాన్ టెంపుల్ నుండి గోదావరి పాయ పాయింట్ వరకు సి ఆర్ ఆర్ పథకం కింద రోడ్డు సి. సి. రోడ్ నిమిత్తం ఒక కోటి 60 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. 2025 అక్టోబర్ నెలలో నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు కిలోమీటర్ పైగా సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు ఎస్టిమేషన్లు టెక్నికల్ శాంక్షన్, పరిపాలన పరమైన మంజూరు రావడంతో, ఆరు నెలల తర్వాత ఏప్రిల్ నెలలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైతులు మిర్చి ఇతర పంట పొలాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో, రెండు ట్రాక్టర్లు ఎదురెదురుగా, ఈజీగా తప్పుకునే విధంగా ఐదున్నర మీటర్ల వెడల్పున సిమెంట్ రోడ్డు, రోడ్డుకి ఇరువైపులా సైడ్ బరల్స్ గ్రావల్తో నింపాలని,

టెంపుల్ కి సమీపంలోని డౌన్ ఏరియాలో సిమెంట్ పైపులతో క్యాజ్ వే నిర్మించాలని టెండర్ నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ఈ మేరకు భూపాలపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ టెండర్ దక్కించు కొన్నారు. అయితే పనులు మొదలు పెట్టే సమయంలో కాంట్రాక్టు దక్కని కొంతమంది కాంట్రాక్టర్లు, వెనక ఉండి జులై, ఆగస్టు నెలలో వచ్చే గోదావరి వరదలు కారణంగా గోదావరి పాయ నుండి వచ్చే వరదలు, పాతూరు కనుగులపాయ నుండి విడిపోయి, రోడ్ డౌన్ ఏరియాలో సప్టా మీదుగా ప్రవహిస్తుందని, ఫలితంగా రోడ్లు కు గండ్లు పడే అవకాశం ఉందని, ఇంకా అనేక అడ్డంకుల అభ్యంతరాలను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ మేరకు టెండర్ నోటిఫికేషన్ తాత్కాలికంగా ఇంజనీరింగ్ అధికారులు నిలిపివేసినట్లు తెలిసింది. రివైజ్ ఎస్టిమేషన్లు వేసి సి.సి రోడ్డు డౌన్ ఏరియాలో సుమారు 18 మీటర్ల పొడవునా కాజు వే నిర్మించాలని, వరదల సమయంలో కాజ్ పై నుండి నీరు ప్రవహించి, డామేజ్ లేకుండా సిమెంట్ పైపులతో కాజ్ వే నిర్మించాలని సూచనలు వచ్చాయి. దీంతో దీర్ఘకాల కాలయాపన జరుగుతుండటంతో, రోడ్డు నిర్మాణం కోసం మంజూరైన కోటి 20 లక్షల రూపాయలు వేరే ప్రాంతానికి మళ్ళిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే సుమారు ఎనిమిది వేల ఎకరాలకు పైగా ఆయ కట్టు కలిగిన మర్రిగూడెం, బూరుగూడెం, వెంకటాపురం, కత్తి గూడెం, చొక్కాల తదితర గోదావరి పరివాహక వేలాది ఎకరాల ఆయి కట్టుకు వెళ్లే రైతులు కు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ట్రాక్టర్ల పై కూలీలను తీసుకు వెళ్ళటం, మందు బస్తాలు ఇతర వ్యవసాయ పరికరాలు ట్రాక్టర్ల పై రాకపోకలు సాగించేందుకు, సి.ఆర్ ఆర్. సి. సి రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఎంత ఆశగా ఎదురుచూస్తున్నారు. కాగ ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క కు పలుమార్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు వినతులు చేశారు. ఈ మేరకు గత గత ఏడాది అక్టోబర్ నెలలో ములుగు జిల్లా వ్యాప్తంగా సి. ఆర్.ఆర్ నిధులు తో సిమెంట్ రోడ్ లు మంజూరు, నిర్మాణంలో భాగంగా వెంకటాపురం హనుమాన్ టెంపుల్ నుండి గోదావరి పెర్రి పాయింట్ వరకు కోటి 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తూ, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని మంజూరు చేయించారు. దీంతో రైతులందరూ హర్ష ం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయి రోడ్ నిర్మాణ పనులు చేపట్టే సమయంలో అడ్డంకులు రావడంతో తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న ప్రధాన వాణిజ్య పంట మిర్చి తోటలు ఆఖరి కోతల దశలో ఉన్నాయని, మరో వారం రోజుల్లో ట్రాక్టర్లు,ఎడ్ల బళ్ళు పశువుల రాకపోకలు ఈ రహదారి వెంట నిలిచిపోతాయని రైతులు తెలిపారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు వెంటనే జోక్యం చేసుకొని జూన్ నెల తొలకరి వర్షాలు ప్రారంభం కాకముందే, సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టె విధంగా చర్యలు తీసుకోవాలని పదివేల ఎకరాల ఆయకట్టు రైతులు, భద్రాచలం ఎమ్మెల్యే, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ కు ముక్తకంఠంతో పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు.









| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | Road to Mangapet Bus stand | |
| 16 | Mulug | Mulug | Mangapeta | C/o causeway across local vagu on R/F Kothur to Bommaigudem | 600.00 |
| 17 | Mulug | Mulug | Mangapeta | R/F Kattigudem to Akinepally Mallaram | 455.00 |
| 18 | Mulug | Mulug | Govindaraopet | R/F Muthapur to Crematoria | 90.00 |
| 19 | Mulug | Mulug | Govindaraopet | R/F Karlapally to Crematoria | 25.00 |
| 20 | Mulug | Mulug | Kannaigudem | R/F R&B road near Thupakulagudem police station to samakkasaralamma temple at Thupakulagudem (V) Kannaigudem (M) | 115.00 |
| 21 | Mulug | Mulug | Kannaigudem | BT to R/F Devadula to Kothathupakulagudem | 100.00 |
| 22 | Mulug | Mulug | Kannaigudem | R/F Kanthalapally to Etur | 500.00 |
| 23 | Mulug | Bhadrachalam | Venkatapuram | CC R/F Hanuman temple to Godavari Ferry point at Venkatapuram (V) | 160.00 |
| 24 | Mahabubabad | Mulugu | Gangaram | Balance work of C/o HLB at km Kamaram to Marrigudem | 250.00 |
| 25 | Kamareddy | Yellareddy | Lingampet | Providing CC road from PR Road to Hanuman Temple of Polkampet (V) | 125.00 |
| 26 | Medak | Medak | Ramayampet | Providing BT on RF Harijanawada Primary school to Raghupahu gutta at | 260.00 |
| 27 | Jangaon | Ghanpur (Stn) | Lingala Ghanpur | Road from PWD road to Turkagudem H/o Cheetur (V) | 45.00 |
| 28 | Bhadradri Kothagudem | Aswaraopet | Dammapet | Laying CC road from CC road to palle prakruthi vanam of Seetharampuram village | 100.00 |
| 29 | Nagarkurnool | Nagarkurnool | Tadoor | Providing BT road from PW road | 270.00 |

# అక్షయ తృతీయ ధన్ ధనా ధన్..

**రూ. 20,000 కోట్ల వ్యాపారం!**

**గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన పసిడి, వెండి ధరలు**

**భారీ నగలకు బదులు తక్కువ బరువున్న ఆభరణాలకే ప్రాధాన్యం**

**విలువ పరంగా అమ్మకాలు పెరిగినా పరిమాణంలో తగ్గుదల**

**డిజిటల్ గోల్డ్, గోల్డ్ బాండ్ల వైపు పెరుగుతున్న ఆసక్తి**



**న్యూఢిల్లీ:** బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నా అక్షయ తృతీయ నాడు పసిడి కొనుగోలు చేయాలనే సెంటిమెంట్ ఏమాత్రం తగ్గలేదు. ఈ ఏడాది అక్షయ తృతీయ సందర్భంగా దేశవ్యాప్తంగా బంగారం, వెండి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ పర్వదినాన సుమారు రూ. 20,000 కోట్ల విలువైన వ్యాపారం జరుగుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ అంచనా వేసింది. గతేడాది ఇదే రోజున జరిగిన రూ. 16,000 కోట్ల వ్యాపారంతో పోలిస్తే ఇది 25 శాతం అధికం కావడం గమనార్హం.

గతేడాది 10 గ్రాముల బంగారం ధర సుమారు లక్ష రూపాయలు ఉండగా, ప్రస్తుతం అది రూ. 1.58 లక్షలకు చేరింది. వెండి ధర కూడా కిలోకు రూ. 85,000 నుంచి ఏకంగా రూ. 2.55 లక్షలకు ఎగబాకింది. ఈ భారీ ధరల పెరుగుదల వినియోగదారుల కొనుగోలు సరళిపై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. ప్రజలు భారీ ఆభరణాలకు బదులుగా తక్కువ బరువున్న (లైట్‌వెయిట్), నిత్యం ధరించేందుకు వీలైన నగల వైపే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ధరలు పెరగడంతో వ్యాపారం విలువ పరంగా పెరిగినట్లు కనిపిస్తున్నా, విక్రయించిన బంగారం పరిమాణం (వాల్యూమ్) తగ్గిందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. ఈసారి దేశవ్యాప్తంగా సుమారు 10 టన్నుల బంగారం, 157 టన్నుల వెండి అమ్ముడవుతాయని అంచనా. మరోవైపు, భౌతిక బంగారానికి బదులుగా డిజిటల్ గోల్డ్, సావరిన్ గోల్డ్ బాండ్ల వైపు కూడా ప్రజలు, ముఖ్యంగా యువత ఆసక్తి కనబరుస్తున్నారు.

# బీమా తరహాలో పింఛన్ల రంగలోకి నూరు శాతం ఎఫ్‌డీఐలు!




**న్యూఢిల్లీ:** బీమా రంగం తరహాలో పింఛన్ల రంగంలోనూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని నూరు శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సంబంధిత బిల్లును తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీమా రంగంలోకి నూరు శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తున్న సంగతి తెలిసిందే. అంతకుముందు 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐల పరిమితిని 100 శాతానికి పెంచుతూ గతేడాది పార్లమెంట్ చట్టం చేసింది.

### 18 శాతం రాబడి సాధ్యమేనా?

పింఛను రంగంలో ప్రస్తుతం ఉన్న 49 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐల పరిమితిని నూరు శాతానికి పెంచాలంటే 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం - 2013కు సవరణలు చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లునే వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ బిల్లులో పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి నేషనల్ పెన్షన్ సిస్టం ట్రస్ట్‌ను వేరు చేసే సవరణను కూడా పొందుపరచనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్‌పీఎస్ ట్రస్ట్ వద్ద ఉన్న అధికారాలు, విధులన్నింటినీ ఓ ఛారిటబుల్ ట్రస్ట్ లేదా కంపెనీల చట్టం పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి దీన్ని పూర్తిగా వేరు చేసి 15 మంది సభ్యులతో కూడిన ఓ బోర్డును ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# వార్ ఎఫెక్ట్: మార్చిలో 13 శాతం తగ్గిన ఎల్పీజీ వినియోగం



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా వంటగ్యాస్‌పై ఆ ప్రభావం కన్పిస్తోంది. భారత్‌లో మార్చి నెలలో ఎల్పీజీ వినియోగం (శ్రీజూస్త్ర ఌశీఅంబఎజ్ఞఅశీఅ) 13 శాతం మేర పడిపోయింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఎల్పీజీ వినియోగం 2.729 మిలియన్ టన్నుల నుంచి 12.8 శాతం తగ్గి 2.379 మిలియన్ టన్నులకు చేరినట్లు పెట్రోలియం ప్రణాళిక విశ్లేషణ సెల్ (పీపీఏసీ) పేర్కొంది.

ఎల్పీజీ అవసరాల్లో సింహభాగం దిగుమతులపైనే ఆధారపడటం, ప్రధాన సరఫరా మార్గంగా హర్మూజ్ జలసంధి ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ఇంధన సరఫరా గొలుసులో ఆటంకాలు ఎదురయ్యాయి. ఈ క్రమంలోనే దేశంలో డొమెస్టిక్ (గృహ అవసరాలు) సిలిండర్ల విక్రయాలు 8.1 శాతం పడిపోయాయి. నాన్ డొమెస్టిక్ (వాణిజ్య అవసరాలు) సిలిండర్ల విక్రయాలు 48 శాతం, బల్క్ ఎల్పీజీ విక్రయాలు ఏకంగా 75.5 శాతం మేర తగ్గాయి. గ్యాస్ కొరతను అధిగమించేందుకు భారత్ ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. దేశంలో ఎల్పీజీ ఉత్పత్తులను పెంచినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలోనే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఎల్పీజీ ఉత్పత్తి 12.8 మిలియన్ టన్నుల నుంచి 13.1 మిలియన్ టన్నులకు చేరింది.

దేశంలో చమురు కొరత ఏర్పడుతుందన్న ఆందోళనలో పెట్రోల్, డీజిల్‌కు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. మార్చి నెలలో పెట్రోల్ విక్రయాలు 7.6 శాతం పెరిగి 3.78 మిలియన్ టన్నులకు, డీజిల్ వినియోగం 8.1 శాతం పెరిగి 8.727 మిలియన్ టన్నులకు చేరింది. పూర్తి ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఏటీఎఫ్ విక్రయాలు 2 శాతం పెరిగి 9.161 మిలియన్ టన్నులకు చేరాయి. పెట్రోల్ వినియోగం 6.5% పెరిగి 42.586 మిలియన్ టన్నులకు, డీజిల్ విక్రయాలు 3.6% పెరిగి 94.705 మిలియన్ టన్నులకు చేరింది.

# చితక్కొట్టిన ప్రియాన్ష్, కూపర్..

**లక్నోపై పంజాబ్ భారీ విజయం..!**





**ఛండీఘర్:** ఐపీఎల్ 19లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఎదురైన ప్రత్యర్థినల్లా మట్టికరిపిస్తున్న శ్రేయస్ అయ్యర్ సేన ఈసారి లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ పంచ్‌ను రుచిచూపింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(93), కూపర్ కొన్నొల్లీ(87)ల విధ్వంసకాండతో 254 రన్స్ కొట్టిన పంజాబ్ ఆపై లక్నోను వణికించింది. ఆరంభం నుంచి తడబడిన లక్నో మర్క్‌రమ్(42) పోరాటంతో రన్స్‌కు పరిమితమైంది. పంజాబ్ ఖాతాలో ఐదో విజయం చేరగా.. పంత్ బృందానికి నాలుగో ఓటమి ఎదురైంది.

ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ పంజాకు లక్నో సూపర్ జెయింట్స్ విలవిలలాడింది. ఆదివారం డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో పంజాబ్ దెబ్బకు లక్నో బదులివ్వలేకపోయింది. బౌలర్ల వైఫల్యంతో భారీ స్కోర్ సమర్పించుకున్న లక్నో.. 255 పరుగుల ఛేదనలో ఏ కోశాన లక్ష్యం దిశగా సాగలేదు. ఓపెనర్‌గా వచ్చిన ఆయుశ్ బదొని(35) ఔట్ చేసి లక్నోను ఒత్తిడిలో పడేశాడు.

విధ్వంసక హిట్టర్లైన మిచెల్ మార్ష్(40), రిషభ్ పంత్(43)లు రాణించినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. హిట్టర్ పూరన్(9) విఫలమవ్వగా.. ఎడెన్ మర్క్‌రమ్(42), ముకుల్ చౌదరీ(21 నాటౌట్)లు పోరాడారు. కానీ, రన్‌రేటు అంతకంతకూ పెరిగిపోవడంతో వీరేమీ చేయలేకపోయాడు. లక్నో రెండొందలకే పరిమితవ్వగా పంజాబ్ 54 పరుగుల తేడాతో గెలుపొంది అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది.

### దంచికొట్టిన కుర్రాళ్లు..

ఐపీఎల్‌లో రికార్డుల మోతకు తెరదీసింది పంజాబ్ కింగ్స్. టోర్నీలో అజేయంగా దూసుకెళ్తున్న ఆ జట్టు ముల్లన్‌పూర్‌లో భారీ స్కోర్‌తో లక్నో సూపర్ జెయింట్స్‌ను భయపెట్టింది. టాస్ ఓడినా పంజాబ్‌కు శుభారంభం దక్కకున్నా.. కుర్రాళ్లు శివాలెత్తిపోయారు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(0)ను తొలి ఓవర్లోనే ఔటైనా.. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు ప్రియాన్ష్ ఆర్య(93) చుక్కలు చూపించాడు. కూపర్ కొన్నొల్లీ(87) తో కలిసి విధ్వంసకాండ రచించిన ఈ కుర్రాడు మెరుపు అర్ధ శతకంతో రెచ్చిపోయాడు.

బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకి లేదా బౌండరీ గీత దాటించడమే లక్ష్యంగా వీరిద్దరూ చెలరేగారు. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలు బాదేయగా పంజాబ్ స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. శతకాల దిశగా దూసుకెళ్లిన ఈ జోడీని ప్రిన్స్ యాదవ్(2-25) విడదీసి లక్నోకు ఊరటనిచ్చాడు. ఆ వెంటనే ప్రియాన్ష్‌ను సిద్దార్థ్(2-35) ఔట్ చేయగా.. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(5) నిరాశపరిచాడు. అనంతరం నేహల్ వధేరా(13), మార్కస్ స్టోయినిస్(29), శశాంక్ సింగ్(17)లు స్కోర్ బోర్డును ఉరికించారు. ఆఖరి ఓవర్లో చివరి బంతికి స్టోయినిస్ రనౌటవ్వగా పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది.

# 2027 ప్రపంచకప్‌పై గురి..

**అగార్కర్‌నే కొనసాగించాలని బీసీసీఐ నిర్ణయం**

**టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపు?**

**టీ20 ప్రపంచకప్ విజయంలో అగార్కర్ పాత్రపై బోర్డు సంతృప్తి**

**కోచ్ గౌతమ్ గంభీర్‌తో సమన్వయం కూడా ఒక ప్రధాన కారణం**



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ను పదవిలో కొనసాగించాలని నిర్ణయించింది. 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, ఆయన పదవీకాలాన్ని పొడిగించేందుకు బోర్డు సిద్ధమైనట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ పనితీరుపై బీసీసీఐ సంతృప్తిగా ఉంది. ముఖ్యంగా ఇటీవల టీ20 ప్రపంచకప్ 2024 విజయంలో, జట్టులోకి యువ ఆటగాళ్లను తీసుకురావడంలో అగార్కర్ వ్యూహాలు ఫలించాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ల తర్వాత జట్టు పునర్నిర్మాణ ప్రక్రియలో అగార్కర్ అనుభవం కీలకమని బోర్డు భావిస్తోంది.

దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికగా జరిగే 2027 ప్రపంచకప్ కోసం ఇప్పటి నుంచే బలమైన జట్టును సిద్ధం చేయాలని బీసీసీఐ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దీర్ఘకాలిక ప్రణాళిక విజయవంతం కావాలంటే సెలెక్షన్ కమిటీలో స్థిరత్వం అవసరమని, అందుకే అగార్కర్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చి కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో అగార్కర్‌కు మంచి సమన్వయం ఉండటం కూడా ఈ నిర్ణయానికి మరో కారణంగా కనిపిస్తోంది. వీరిద్దరి ఆలోచనా విధానం జట్టు ఎంపికలో ఏకాభిప్రాయానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. రాబోయే చాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా అగార్కర్ నేతృత్వంలోనే జట్టును ఎంపిక చేయనున్నారు.

# నొప్పితో విలవిల్లాడుతున్నా బ్యాటింగా?

**సీఎస్‌కే తీరుపై అశ్విన్ ఆగ్రహం**

**సీఎస్‌కే యువ ఆటగాడు ఆయుష్ మాత్రే గాయంపై అశ్విన్ ఆగ్రహం**

**గాయపడినా బ్యాటింగ్ కొనసాగించమనడంపై తీవ్ర విమర్శలు**

**ఇది ఆటగాడి భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనన్న అశ్విన్**

**సీఎస్‌కే మెడికల్ టీమ్ తీరును తప్పుపట్టిన వెటరన్ స్పిన్నర్**

**హైదరాబాద్‌తో మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో ఓడిన సీఎస్‌కే**



**హైదరాబాద్:** ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య శనివారం జరిగిన మ్యాచ్‌లో చోటుచేసుకున్న ఒక ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. సీఎస్‌కే యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయపడి నొప్పితో విలవిల్లాడుతున్నా, అతడిని బ్యాటింగ్ కొనసాగించమని కోరడంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాడు. ఇది బాధ్యతారాహిత్యమని, ఒక యువ ఆటగాడి భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని ఆయన మండిపడ్డాడు.

శనివారం నాటి మ్యాచ్‌లో సీఎస్‌కే ఛేజింగ్ సమయంలో 18 ఏళ్ల ఆయుష్ మాత్రే అద్భుతంగా ఆడుతున్నాడు. అయితే 5వ ఓవర్లో రెండో పరుగు తీసే ప్రయత్నంలో అతడి కాలికి హ్యామ్‌స్ట్రింగ్ గాయమైంది. నొప్పితో కుంటుతూ నడుస్తున్న అతడి వద్దకు ఫిజియో వచ్చినా, అతడిని 'రిటైర్డ్ హర్ట్'గా వెనక్కి పంపలేదు. దీనిపై తన యూట్యూబ్ చానెల్‌లో స్పందించిన అశ్విన్ "నేను షాక్‌కు గురయ్యాను. ఆ కుర్రాడు సరిగ్గా నడవలేకపోతున్నాడు. అలాంటి వాడిని పరుగు తీయమని అడగడం దారుణం. ఒకవేళ అది గ్రేడ్-2 గాయమైతే అతడు ఆరు వారాలు ఆటకు దూరమవుతాడు. ఒక యువకుడి కెరీర్‌తో ఇలా ఆడుకుంటారా?" అని ప్రశ్నించాడు.

గతంలో దీపక్ చాహర్ వంటి ఆటగాళ్లు సీఎస్‌కేలో తరచూ గాయపడటాన్ని అశ్విన్ గుర్తుచేశాడు. ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను ఏడాది పొడవునా పర్యవేక్షించడంలో చెన్నై జట్టు విఫలమవుతోందని విమర్శించాడు. ఈ మ్యాచ్‌లో సీఎస్‌కే 10 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. గాయపడిన తర్వాతి బంతికే భారీ షాట్‌కు యత్నించిన మాత్రే 30 పరుగుల వద్ద ఔటయ్యాడు.

# ఈ సీజన్ లో ఎట్టకేలకు గెలుపు బోణీ కొట్టిన కేకేఆర్...

**రాజస్థాన్‌పై థ్రిల్లింగ్ విక్టరీ**


**రాజస్థాన్ రాయల్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్**

**అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించిన ఫినిషర్ రింకూ సింగ్**

**156 పరుగుల లక్ష్య ఛేదనలో 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన కేకేఆర్**

**కేకేఆర్ బౌలర్ల ధాటికి 155 పరుగులకే పరిమితమైన రాజస్థాన్**

**వరుణ్ చక్రవర్తి, కార్తీక్ త్యాగి చెరో మూడు వికెట్లతో విజృంభణ**



**కోల్‌కతా:** కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) అద్భుత విజయాన్ని అందుకుంది. టాపార్డర్ కుప్పకూలిన క్లిష్ట పరిస్థితుల్లో ఫినిషర్ రింకూ సింగ్ (53నీ) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగడంతో, రాజస్థాన్ రాయల్స్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో, ఎట్టకేలకు ఈ సీజన్ లో కేకేఆర్ తొలి విజయం అందుకుంది. టోర్నీలో ఇప్పటిదాకా 7 మ్యాచ్ లు ఆడిన కోల్ కతా జట్టు 5 మ్యాచ్ ల్లో ఓడి, ఒకదాంట్లో నెగ్గింది. ఒక మ్యాచ్ రద్దయింది.

నేటి మ్యాచ్ లో 156 పరుగుల మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాకు ఆదిలోనే భారీ షాక్ తగిలింది. ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్ (0), కెప్టెన్ అజింక్యా రహానే (0) డకౌట్ అయ్యారు. దీంతో 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కామెరూన్ గ్రీన్ (27) వేగంగా ఆడినా, ఆ తర్వాత వరుసగా వికెట్లు పడటంతో కేకేఆర్ 85 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్‌కు అనుకుల్ రాయ్ (29నీ) అండగా నిలిచాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు అజేయంగా 76 పరుగులు జోడించి మరో రెండు బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చారు. రాజస్థాన్ బౌలర్లలో రవీంద్ర జడేజా 2 వికెట్లు పడగొట్టాడు.


అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్, కేకేఆర్ బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (39), వైభవ్ సూర్యవంశీ (46) శుభారంభం అందించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కేకేఆర్ బౌలర్లలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 4 ఓవర్లలో కేవలం 14 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా, కార్తీక్ త్యాగి కూడా 3 వికెట్లతో రాణించాడు. సునీల్ నరైన్ రెండు వికెట్లు తీసి రాజస్థాన్ పతనాన్ని శాసించాడు.



# తెలుగు టు హిందీ...
# చేతి నిండా ప్రాజెక్టులతో రాశీ ఖన్నా ఫుల్ బిజీ!

టాకీస్: తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి రాశీ ఖన్నా, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. దక్షిణాదిలో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే, హిందీలోనూ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకుడు అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, రాశీ ఖన్నా కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ సెట్లోని సరదా క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. సహనటి విద్యా బాలన్ తనకు ప్రేమగా ఓ బాక్స్ డోనట్స్ బహుమతిగా ఇచ్చారని, ఆ ఫొటోలను షేర్ చేశారు. “ఈ డోనట్స్ అందించిన స్వీటెస్ట్ విద్యా బాలన్ మ్యామ్‌కు థ్యాంక్స్” అంటూ తన పోస్టులో రాశీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా నటించిన ‘లుక్కే’ అనే వెబ్ సిరీస్ మే 8న అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. 8 ఎపిసోడ్ల ఈ మ్యూజికల్ యాక్షన్ డ్రామా సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. వీటితో పాటు షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి ‘ఫర్జీ’ సీజన్ 2లో, విక్రాంత్ మాస్సేతో ‘తలాఖో మే ఏక్’, ఆర్. మాధవన్‌తో ‘బ్రిడ్జ్’ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా రాశీ చేతిలో ఉన్నాయి.

# కొత్త జానర్ ట్రై చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్...




టాకీస్: టాలీవుడ్‌లో భారీ బడ్జెట్, కమర్షియల్ చిత్రాలకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పుడు కొత్త జానర్‌లోకి అడుగుపెట్టింది. తొలిసారిగా ఓ పక్కా హారర్ సినిమాను నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి ‘కేజీఎఫ్’, ‘సలార్’ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పకుడిగా వ్యవరించడం విశేషం. ‘418’ అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో రక్తం మరకలతో ఉన్న ఒక పాత తలుపుపై ‘418’ అనే నంబర్ కనిపిస్తోంది. ఇది సినిమా కథాంశంపై ఉత్కంఠను రేకెత్తిస్తోంది. “హారర్ సినిమాల్లో నవ్వింది చాలు.. ఇక భయపడాల్సిన సమయం వచ్చింది” అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జతచేశారు. ఇటీవల కాలంలో

కామెడీలు ఎక్కువైన నేపథ్యంలో, ప్రేక్షకులకు అసలైన భయాన్ని పరిచయం చేసేందుకే ఈ సినిమాను తీస్తున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది. కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వంటి స్టార్ డైరెక్టర్ ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో సినిమా పై అంచనాలు భారీగా పెరిగాయి. ఆయన సినిమాల్లో ఉండే డార్క్ థీమ్, ఇంటెన్స్ మూడ్ ఈ హారర్ చిత్రానికి అదనపు బలం అవుతుందని భావిస్తు న్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.


# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమన్నా..



టాకీస్: ప్రముఖ సినీ నటి తమన్నా భాటియా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆమె, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన తిరుమల పర్యటనకు సంబంధించిన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, తమన్నా తదుపరి చిత్రం ‘వ్వాన్’లో నటించబోతున్నారు. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో కనిపిస్తుండగా, దీపక్ మిశ్రా మరియు అరుణాభ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం రక్షా బంధన్ కానుకగా ఈ ఏడాది ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది.

# ఆధ్యాత్మిక కలయిక..

**‘వాల్మీకి రామాయణం’ కోసం జతకట్టిన ఇళయరాజా!**



**టాకీస్:** భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక ‘వాల్మీకి రామాయణం’ రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




# ‘వాలీ’ మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన క్రిష్!

**టాకీస్:** ప్రముఖ దర్శకుడు క్రిష్ జగర్లమూడి చేతుల మీదుగా విడుదలైన ‘వాలీ’ చిత్ర మోషన్ పోస్టర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ తెరపై వాలీబాల్ క్రీడ నేపథ్యంలో వస్తున్న మొట్టమొదటి స్పోర్ట్స్ డ్రామాగా గుర్తింపు పొందిన ఈ చిత్రం, టైటిల్ అనౌన్స్‌మెంట్‌తోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఫైర్‌వాటర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జి. రోహన్ రెడ్డి నిర్మాణంలో, దిలీప్ కె. మనుకొండ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను క్రిష్ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341